# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -02 కృష్ణా/విజయవాడ ఫిబ్రవరి - 2024 పేజీలు - 36 రూ.20.00


మన భవిష్యత్ నిర్ణయించేది మనం ఎన్నుకున్న రాజకీయ నేతలే...

కాని, వారి రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించేది మన ఓటే...

నిర్ణయిద్దాం మన ఓటు ఎవరికో...




## మన ఓటు - మన భవిష్యత్




# VOTE FOR OPS



# పాత పెన్షన్ సాధన సభ


ఎస్.కె.వి.టి. డిగ్రీ కాలేజి,రాజమండ్రి

2024 జనవరి 28

# పాత పెన్షన్ సాధన సభ


ఎన్.వెంకటేశ్వర్లు


కె.ఎస్.ఎస్.ప్రసాద్


కె.ఎస్.లక్ష్మణరావు


ఐ.వెంకటేశ్వరరావు


ఎం.వి.ఎస్. శర్మ


సభలో పాల్గొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రజా సంఘాలు

## ఆర్థిక సమస్యల సాధనకై నిరసనలు - ధర్నాలు


శ్రీకాకుళం


మన్యం


తూర్పుగోదావరి


పల్నాడు


అన్నమయ్య


కర్నూలు


కోనసీమ


ఎన్.టి.ఆర్.


ప్రకాశం


తిరుపతి


విజయనగరం



# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - 04 |
| సెల్‌ఫోన్లు మాట్లాడుకుంటే... | - 05 |
| మహా మానవి మేరి క్యూరి | - 06 |
| పాత పెన్షన్ సాధన సభ | - 07 |
| డార్విన్ అంటే అంత వ్యతిరేకత ఎందుకు? | - 09 |
| అంగన్‌వాడీల చారిత్రాత్మక పోరాటం | - 11 |
| ఏది ప్రామాణికం | - 13 |
| అసర్ రిపోర్టు | - 14 |
| మండలిలో మాస్టారు | - 15 |
| లెనిన్ సిద్ధాంతం అనుసరణీయం | - 16 |
| ఉద్యమ వార్తలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 33 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : ` | 850-00 |
| 2 సం॥ చందా | : ` | 375-00 |
| సం॥ చందా | : ` | 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# పాత పెన్షన్ పునరుద్దరించే వారికే మన ఓటు

మన భవిష్యత్ నిర్ణయించేది మనం ఎన్నుకున్న రాజకీయ నేతలే. కాని వారి రాజకీయ భవిష్యత్ నిర్ణయించేది మన ఓటే. మన కుటుంబ సభ్యులు ఓటే. మన చుట్టూ వున్న సమాజంలోని ప్రజల ఓటే. నిర్ణయిద్దాం మన ఓటు ఎవరికో.

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తానని 2019 ఎన్నికల్లో ప్రస్తుత పాలక ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎవరూ ఇంకా మరచిపోలేదు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడచినా సిపిఎస్ రద్దు కాలేదు. పాత పెన్షన్ పునరుద్ధరణ జరుగలేదు. సరికదా! పాత పెన్షన్ పునరుద్దరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పాత పెన్షన్ ఇవ్వడం సాధ్యం కాదంటూ దాని స్థానంలో గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) అమలు చేస్తామని మరో కొత్త కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని చట్టం చేసింది. ఈ చర్య రాష్ట్రంలో వేలాదిమంది సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు తీవ్ర ఆగ్రహావేశాలను కలిగించింది. తమను నమ్మించి మోసం చేసారనే భావన ఉద్యోగ, ఉపాధ్యాయులలో మరింత బలంగా పెరిగింది.

తొలుత 2004 సెప్టెంబర్ 1 నుండి సిపిఎస్ అమలు చేయడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నాటి ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం సిపిఎస్ అమలుకు సహకరించింది. నాటి నుండి సిపిఎస్ రద్దు కోరుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. గత ప్రభుత్వం టక్కర్ కమిటిని నియమించి 50% పెన్షన్ ఇస్తామని ప్రతిపాదించినా ఉద్యోగ, ఉపాధ్యాయులు తిరస్కరించారు. కాంట్రిబ్యూషన్‌తో వున్న ఏ పెన్షన్ పథకమైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకమే.

పెన్షన్ ఉద్యోగుల హక్కు. గత సేవలకు ప్రతిఫలం. పాత పెన్షన్ రద్దు చేసే అధికారం ఏ ప్రభుత్వానికి లేదు. ఇప్పటికైన ఉపాధ్యాయ, ఉద్యోగులు కోరుకుంటున్న న్యాయమైన డిమాండ్ 'పాత పెన్షన్ విధానం'పై అన్ని రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. రాజకీయ కోణంలో కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రత కోణంలో ఆలోచించాలి.

2024 సాధారణ ఎన్నికల్లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణను రాజకీయ ఎజెండాగా మలిచేందుకు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాచరణను ఇప్పటికే ప్రకటించింది. కలిసివచ్చే అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఐక్య కార్యాచరణకు సిద్ధమవుతున్నది. 'ఓట్ ఫర్ ఓపిఎస్' నినాదంతో ప్రజల మద్దతు కూడగట్టనున్నది.

పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఓట్ ఫట్ ఓపిఎస్ నినాదం అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి. మన కర్తవ్యంగా భావించాలి. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఇచ్చిన కార్యాచరణను ప్రతి ఒక్కరూ విజయవంతం చేద్దాం. పాత పెన్షన్ పునరుద్ధరణ అయ్యేంతవరకు మన పోరాటాన్ని కొనసాగిద్దాం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

# జాతీయం అంతర్జాతీయం

## జన నాయక్‌కు భారతరత్న పురస్కారం

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, సోషలిస్టు పార్టీ నాయకుడు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుబడిన " కర్పూరి ఠాగూర్" గారికి మరణానంతరం, రిపబ్లిక్ డే సందర్భంగా భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" అవార్డును ప్రకటించారు. రెండు పర్యాయాలు బిహార్ ముఖ్యమంత్రి గా పనిచేసారు. ఓ.బి.సి కులాల వారికి రాజకీయ వారసత్వం అందించారు. వీరి అభివృద్ధకి అనేక కార్యక్రమాలు చేపట్టారు. వెనుకబడిన తరగతుల వారికి ఉద్యోగాల్లో బీహార్ లో 27% శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఈయన ఉపాధ్యాయుడుగా కూడా పనిచేశారు.

## విశ్వ విద్యాలయాల్లో యమ్‌ఫిల్ కోర్సు రద్దు

ఈ విద్యా సంవత్సరం నుంచి దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాలయాల్లో "యమ్.ఫిల్ కోర్సు" రద్దు చేస్తూ యూనియన్ గ్రాంట్ కమిషన్ (యు.జి.సి) నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాలిక రిసెర్చ్ (పి.హెచ్.డి) చేయలేని వారికి ఈ యమ్.ఫిల్ షార్ట్ టర్మ్ డ్యూరేషన్ కోర్సు ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడేది. కళాశాలల్లో లెక్చరర్ గా పనిచేయడానికి ఈ ఎమ్.ఫిల్ కోర్సు ఎంతో ఉపయోగ పడుతుంది. 1970లో యమ్ .లిట్ కోర్సు రద్దు చేసి, యమ్.ఫిల్ కోర్సు ప్రవేశపెట్టారు. యమ్.ఫిల్ రద్దుకు నేటికీ యుజిసి కారణాలు వెళ్ళడించలేదు.

ఐ.ప్రసాదరావు
సంపాదకవర్గ సభ్యులు
ఐక్యఉపాధ్యాయ

## పాఠ్య పుస్తకాల్లో రాజ్యాంగ పీఠిక

కేరళ రాష్ట్రంలోని ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం ఈ సంవత్సరం నూతనంగా యస్.సి.ఈ.ఆర్.టి తయారు చేసిన 1 నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల్లో " భారత రాజ్యాంగ పీఠిక" ప్రవేశపెట్టింది. విద్యార్థులకు రాజ్యాంగ ఆశయాలు, స్ఫూర్తి పెంపొందించే ఉద్దేశంతో ఈ రాజ్యాంగ పీఠిక ప్రవేశపెట్టడం జరిగింది అని అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులకు కూడా ఈ విషయంలో తగు శిక్షణ అందిస్తాం అని తెలిపారు. రాజ్యాంగ విలువలతో అందరూ మెలగాలి అని తెలిపారు.

## రిజర్వేషన్స్‌పై యుజిసి కత్తి

యస్.సి, యస్.టి, ఓ.బి.సి రిజర్వుడ్ పోస్టులకు తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే, డిరిజర్వ్ చేసి ఇతర అభ్యర్థులతో ఆ పోస్టులు భర్తీ చేయాలని యుజిసి ప్రకటించారు. వివిధ పోస్టుల స్థాయిని బట్టి కార్యనిర్వహణ మండలి, విద్యా మంత్రిత్వ శాఖ డిరిజర్వేషన్ పై తగు నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుంది అని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అట్టడుగు వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని, సామాజిక వెనుకబడితనం పెరుగుతుంది అని వామపక్ష నేతలు, విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సూచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో ఉన్నత విద్యకు తగ్గింపులు

ఫిబ్రవరి నెలలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఉన్నత విద్యకు 9600 కోట్ల మేర నిధులు తగ్గించటం వల్ల ఉన్నత విద్యారంగానికి మొండి చెయ్యి చూపినట్లు అయింది. యు.జి.సి కి 61% శాతం నిధులు కోత పడింది. అలాగే ఐ.ఐ.టీలు, ఐ.ఐ.ఎమ్ లకు నిధులు కోత విధించారు. గుడ్డిలో మెల్లలా సెంట్రల్ యూనివర్సిటీలకు, స్కూల్ ఎడ్యుకేషన్ కు కొంతమేర ఊరట కలిగించారు. 2014 నుంచి 7 ఐఐటీలు, 16 ట్రిపుల్ ఐటీలు, 7 ఐఐయమ్ లు, 15 ఎయిమ్స్, 390 యూనివర్సిటీలు, 3 వేలు ఐటిఐలు ప్రారంభించినట్లు తెలిపారు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలిపారు. జమ్మూ కాశ్మీర్ విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్ షిప్ లు కానీ, తెలంగాణలో ఇటీవల ప్రారంభోత్సవం చేసిన గిరిజన విశ్వవిద్యాలయానికి, ఆంధ్రప్రదేశ్ లో వివిధ విద్యా సంస్థలకు ఏ ఒక్క రూపాయి మంజూరు చేయకపోవడం శోచనీయం.. ఏదిఏమైనా విద్యారంగానికి ఆశించిన రీతిలో నిధులు కేటాయించి పోవడం బాధాకరం.

## బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు కీలక తీర్పు

2002 గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం జరిగింది. బిల్కిస్ బానో సుదీర్ఘ న్యాయ పోరాటం చేయగా, నిందితులకు ఉరిశిక్ష పడింది. తరువాత యావజ్జీవ కారాగార శిక్షగా మార్చడం జరిగింది. అయితే, 11మంది దోషులు జైల్లో సత్ప్రవర్తన కలిగి ఉన్నారనే సాకుతో గత ఏడాది గుజరాత్ ప్రభుత్వం ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందస్తుగా విడుదల చేశారు. దీనిపై యావత్ భారతదేశ ప్రజలు ఆక్షేపణ వ్యక్తం చేశారు. అయితే, ఆ దోషులను విడుదల చేయడంపై మరలా బిల్కిస్ బానో సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయగా, ఆ 11మంది దోషులను ముందుగా విడుదల చేయడం తప్పు అని, తిరిగి లొంగిపోవాలని సంచలన తీర్పు ప్రకటించింది. ఈ తీర్పు పై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వాని స్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.

మెయిల్ : ikyopadhyaya1975@gmail.com

**చిన్న కథ**

# సెల్ ఫోన్లు మాట్లాడుకుంటే...

హలో సామ్సంగ్ గుడ్ మార్నింగ్

హాయ్ ఒప్పో గుడ్ మార్నింగ్

పొద్దున్నే ఇద్దరు టీచర్ల ఫోన్లు పలకరించుకున్నాయి.

**ఒప్పో:** చాలాకాలమైంది మనం మాట్లాడుకుని. ఈ మధ్య అసలు రెస్ట్ అనేదే ఉండడం లేదు.

**సామ్ :** పొద్దున్న నిద్ర లేపే అలారం పని మొదలు అన్ని పనులు మనమే చేయాలి. వాళ్ళు పడుకున్నాకే మనకి ఛార్జి – రీఛార్జీ.

**ఒప్పో :** అవునవును. గతంలో పిల్లల్ని చేర్చుకునేటపుడు అడ్మిషన్ రిజిస్టర్‌లో రాసేవారు ఇపుడు అదేదో ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్టరుట మనమే వ్రాయాలట.

**సామ్ :** చివరకు పిల్లలకి పుస్తకాలు, డ్రెస్లు బ్యాగులు, అన్నీ కూడా మనతోనే వేలిముద్ర వేయిస్తున్నారు

**ఒప్పో :** అంతెందుకు రోజు మా సారు ముఖారవిందం చూపించి నవ్వితేనే బడికి హాజరు అయినట్టట. హహ.. హహహహ...

**సామ్ :** మనకు పెట్టరుగాని, పిల్లలకిపెట్టె భోజనం మాత్రం మనమే ఫోటోలు తీయాలట. ఆ మధ్య వెజిటబుల్ రైస్, స్వీట్ పొంగల్ ఫోటోలు రాగానే నోరూరిపోయింది తెలుసా.

**ఒప్పో :** ఇంకో విషయం మన అయ్యవార్లు సెలవు పెట్టాలంటే మనల్నే అడగాలిట ఒక్కపూటైనా భలే భలే

**సామ్ :** పిల్లల హాజరు కూడా వేసేది మనమేనట. వాళ్ళు వచ్చారా, రాలేదా వస్తే తింటారా, తినరా రాకపోతే కారణాలు కూడా మనమే చెప్పాలట.

**ఒప్పో :** పరీక్షలు జరిగాయంటే మనమే మార్కుల రిజిస్టర్, ప్రోగ్రెస్ కార్డులు కూడా తయారు చెయ్యాలట.

**సామ్ :** మొన్న కరెంట్ పోతే టార్చ్‌లైట్ వేశాడు. మా సార్ చిన్న కొడుకు. భలే! మన వెనకాల లైట్ ఉందంటే నమ్మలేదు అనుకో రాత్రిళ్ళు మనల్నే టార్చిలైట్‌గా ఉపయోగిస్తున్నారు.

**ఒప్పో:** అవన్నీ సరే! ఈ మధ్య పెళ్లిళ్లు, పేరంటాలు ఒకటేమిటి.. ప్రతి ఫంక్షన్‌కు మనమే పిలవాలట. మొదట్లో చాలా భయపడ్డాను ఇంటికొచ్చి బొట్టెట్టి పిలవలేదే అని అందరూ అంటారేమోనని. ఆయనగారు బంధువులకి ఫ్రెండ్స్‌కి ఒక్కొక్కలికి ఫోన్ చేస్తుంటే ఆ వాట్సాప్‌లో చూసాము కార్డు బాగుంది తప్పకుండా వస్తాము అని అందరూ అంటుంటే విచిత్రంగా అనిపించింది రోజులు మారిపోయాయి సుమీ!

**సామ్:** ఇంకా పెద్ద విషయం ఏంటంటే వాళ్ళ జీతాల సమాచారం, బదిలీలఆర్డర్స్, ప్రమోషన్ లు ఇంక్రిమెంట్లు, ఎలక్షన్ డ్యూటీలు, పరీక్షల డ్యూటీలు, ఉత్తర్వులు సమస్తం మన ద్వారానేనట విచిత్రం కదా.

**ఒప్పో:** అందుకే మనకు వాళ్ళు దెబ్బ తగలకుండా స్క్రీన్ గార్డులు, చలి వెయ్యకుండా పోచ్‌లు వేసి జాగ్రత్తగా చూసుకుంటారు. మొన్న ఆ మధ్య చెయ్యి జారి కింద పడ్డాను స్విచ్ ఆఫ్ అయినంత పనయ్యింది.

**సామ్ :** అదేంటి గుండె ఆగినంత అనాలిగా.

**ఒప్పో :** మనం సెల్ ఫోన్లం కదా అందుకే అలా అన్నా

**సామ్ :** ఓహ్! గతంలో ఐతే మనల్ని పక్కన పడేసి ఎంచక్కగా పాఠాలు చెప్పుకునేవారు మన అయ్యవార్లు. ఇపుడు పాఠాలు పక్కన సెల్ ఫోన్ చక్కన అన్నట్టు ఐపోయింది జమానా

**ఒప్పో :** అసలు పొద్దస్తమానం మనతోటే పనంటే ఇక ఆ పిల్లలకి అక్షరం ముక్క నేర్పేదెవరు. ఇక వాళ్ళకి చదువులొచ్చినట్టే.

**సామ్ :** ఏది ఏమైనా ఆ రోజులే బాగున్నాయి అనిపిస్తోంది. మనకి కాసేపు రెస్టు దొరికేది.

**సామ్ :** గతంలో సెలవులు వస్తే ఏదో ఒక టూర్‌లకి మనల్ని తీసుకెళ్ళేవాళ్ళు అందమైన లోకేషన్లలో చక్కటి ఫోటోలు తీసేవాళు ఇపుడు సెలవుల్లో కూడా ఏదోఒక పని చేయిస్తున్నారు.

**ఒప్పో:** నిజమే సెలవుల్లో ట్రైనింగ్‌లట... బిల్డింగ్‌లట.. ఒక్క నిమిషం కూడా ఖాళీ ఉంచడం లేదు.

**ఒప్పో:** సరే గానీ కానీ నిన్న నాకు వాంతి వచ్చినంత పనయ్యింది. తెలుసా..

**సామ్:** ఏమైంది..

**ఒప్పో:** ఏమిటేమిటి పొద్దుపొద్దున్నే టాయిలెట్ ఫోటో తీశారు.

**సామ్:** అవునవును మొన్న నాతో కూడా ఫోటో తీసారు. నాకైతే దిమ్మ తిరిగి యాక్ అనిపించింది. ఐనా ఇదేమి రోత పని ఛీ ఛీ


**ఒప్పో:** సరేలే ఫోటో తీసినందుకే మనం ఇలా ఫీల్ అవుతుంటే మిగిలిన ఫోన్లు ఇంకెంత ఫీల్ అయ్యాయో ఆలోచించావా.

**సామ్ :**అవును కదూ.

**ఒప్పో :** సరే! ఇంక పడుకో. రేపొద్దున్నే బడి ఉందిగా.. తెల్లవారే వాళ్లని నిద్ర లేపాలి. గుడ్‌నైట్.

**సామ్ :**గుడ్ నైట్

**– ఎం.జోగిరాజు**



అభిప్రాయం

"ఐక్య ఉపాధ్యాయ" డిసెంబర్ మాస పత్రిక లో వచ్చిన "క్షీర సాగర మథనం" కథ ప్రస్తుత పరిస్థితికి అద్దం పట్టింది. "ప్రశ్నోత్తరాలు"- శీర్షిక ఎందరో ఉపాధ్యాయుల సందేహాలను తీరుస్తూ ఒక దారిని చూపిస్తోంది. పాఠకుల ప్రతిస్పందనను తెలుపుటకు ఒక పేజీని కేటాయించండి. టీచర్లకు ఉపయుక్తమయ్యే విధంగా పాఠ్యాంశాల విశ్లేషణాత్మక వ్యాసాలు మరియు క్విజ్ వంటి శీర్షికలుంటే బాగుంటుంది.

– రాగం కనక ఉదయ సూర్య భాస్కర రావు
Z.P.H. School, వల్లూరు, కోనసీమ జిల్లా.

From:-
R.K.U.S. Bhaskara Rao
S.A. (Telugu)
Z.P.P.H. School,
Valluru,
Kapileswarapuram Mandal,
Konaseema Dist;

To
"ఐక్య ఉపాధ్యాయ"
యు.టి.ఎఫ్. ఆఫీస్,
27-31-11, పాలపర్తి వారి
గవర్నరు పేట,
విజయవాడ
PIN 5 2 0 0 0




ఎం.జోగిరాజు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

ఒక అమెరికన్ విలేఖరి ఫ్రాన్స్ లోని ఓ మారుమూల పల్లెలోని కుటీరం దగ్గరికి వెళ్లి కాళ్లకు చెప్పులు కూడా లేకుండా సామాన్య దుస్తుల్లో ఉన్న ఓ స్త్రీని "అమ్మగారు ఇంట్లోనే ఉన్నారా?" అనడిగాడు. లేరు. మనుషుల గురించి కాకుండా ఆలోచనలగురించి తహతహ లాడమని ఆమె మీకు చెప్పమన్నారు." అందామె. ఆ సామాన్యస్త్రీయే రెండు నోబెల్ బహుమతులూ, 19 డిగ్రీలూ, 15 బంగారు పతకాలూ అందుకున్న మేడం క్యూరీ అని పాపం ఆ విలేఖరికి తెలియదు.

"అక్కా!నేను కష్టపడి డబ్బు సంపాదించి నిన్ను డాక్టర్ చదివిస్తాను. ఆ తరువాత నువ్వు నన్ను చదివించు" అనే చెల్లెళ్ళు ఉంటారనీ క్యూరీ చరిత్ర చదివే వరకూ మనకూ తెలియదు. గ్రాము లక్షా యాభై వేల డాలర్లు విలువచేసే రేడియంను కనిపెట్టి అది కేన్సర్ చికిత్సకి అవసరం. కాబట్టి పేటెంట్ రైట్స్ తీసుకుని ధనవంతులైపోమ్మని సలహా ఇస్తే" రేడియం కరుణా సాధనం. అది మానవాళి కంతటికీ చెందుతుంది" అని చెప్పిన మహోన్నత వ్యక్తి మేడం క్యూరీ 1867 నవంబర్ 7న పోలాండ్ లో పుట్టింది.ఆమెకి తల్లి దండ్రులు పెట్టిన పేరు 'మేర్యా స్కోడోవస్కా'. తండ్రి నాస్తికుడు.తల్లి రోమన్ కేథలిక్.

చదువుపట్ల మేర్యా పడిన తపననీ,పట్టుదలనీ పిల్లలకు చెప్పాలి. హైస్కూల్ చదువులోనే బంగారుపతకం పొందినా ఆరోజుల్లో పోలెండ్ లో స్త్రీలకు ఉన్నతవిద్యపై నిషేధం ఉందటంవల్ల పారిస్‌లో చదవడా నికి తన అక్క తో కలిసి ఒక చిత్రమైన ఒప్పందం చేసుకుంది. మార్యా డబ్బు సంపాదించి అక్కను పారిస్ లో డాక్టర్ చదివించాలి. అక్క డాక్టరయ్యాక మార్యాని పారిస్‌కి తీసుకెళ్లి చదివిస్తుంది. ఆ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడానికి మార్యా పడిన పాట్లు వర్ణనా తీతం. పదిహేడేళ్ల మార్యా ప్రయివేట్లు చెప్పింది. కుటుంబాన్ని విడిచిపెట్టి ధనవంతుల ఇళ్లలో గవర్నెస్‌గా పనిచేసింది. తన ఖర్చుల కోసం ఆలోచించకుండా సంపాదన అక్కకు పంపించేది. ఖాళీ సమయాల్లో సైన్స్, గణితం, సాహిత్యం చదివేది. అలా ఏడేళ్ళు కష్టపడ్డాక ఫ్రాన్స్ వెళ్లగలిగింది.

పారిస్ వెళ్ళాక ఫ్రెంచ్ భాషకు అనుగుణంగా తనపేరును మేరీగా మార్చుకుంది. యూనివర్సిటీ లో 1825 మంది విద్యార్థుల్లో కేవలం 23 మంది మాత్రమే స్త్రీలు.భౌతిక శాస్త్రంలో అయితే ఆమె ఒక్కతే స్త్రీ. యూరప్‌లో విజ్ఞానశాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి మహిళ కూడా ఆమే. ఐదు నోబెల్ బహుమతులందుకున్న కుటుంబం కూడా ఆమెదే.

**వెంటాడిన కష్టాలు:** పారిస్‌కి రైలెక్కి నాల్గవ తరగతి టిక్కెట్‌లో నిలబడి ప్రయాణం చేసింది.పెళ్ళైపోయిన అక్కదగ్గర ఉండటం ఇష్టం లేక యూనివర్సిటీ దగ్గర అద్దె తక్కువని ఒక భవన ఐదవ అంతస్తులో అటకగది అద్దెకు తీసుకుంది. ఆమె పరిస్థితి ఎంత దయనీయం అంటే బొగ్గుల బస్తాను అంతపైకి స్వయంగా మోసుకెళ్లేది.ఒకోసారి రెండు రొట్టెముక్కలూ, టీతో ఆకలితీర్చుకునేది. అప్పుడప్పుడు భోజనం మాట మర్చిపోవడంవల్ల స్పృహ తప్పి పడిపోయేది. సాయంత్రం ప్రైవేట్లు చెప్పేది. గ్రంథాలయానికెళ్లి రాత్రి 9 గంటల వరకూ చదివి ఇంటికొచ్చి నూనె దీపపు కాంతిలో రెండింటివరకూ చదివేది. రాత్రుళ్ళు చలికి తట్టుకోలేక తనదగ్గరున్న బట్టలన్నీ మీద వేసుకుని పడుకునేది.

**ఉన్నతమైన వ్యక్తిత్వం :** మతం మీదా దేవుడిమీదా పూర్తిగా నమ్మకం పోయిన మేరీ చర్చిలో కాకుండా వేరేచోట, నిశ్చితార్థపు ఉంగరం, గౌను లాంటివి కూడా లేకుండా అతి నిరాడంబరంగా పియరీ క్యూరీని పెళ్ళిచేసుకుంది. బంధువు లిచ్చిన డబ్బులతో దంపతులిద్దరూ రెండు సైకిళ్ళు కొనుక్కుని గ్రామ సీమలకు హనీమూన్‌కి వెళ్లారు. మొదటి నోబెల్ బహుమతి అందుకున్న దుస్తులతోనే రెండో నోబెల్‌ని కూడా అందుకుని నిరాడంబరత్వంలో తనకు తానే సాటి అనిపించుకుంది. భర్త చనిపోయినపుడు ఫ్రెంచ్ ప్రభుత్వం పింఛను ఇస్తానంటే "తనకు పనిచేసే శక్తి ఉందనీ ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు అవసరంలేదనీ చెప్పడమే కాకుండా యుద్ధ సమయంలో తన బంగారువెండి పతకాలన్నింటినీ ప్రభుత్వానికి అప్పగించిన త్యాగమయి.క్యూరీ ఫౌండేషన్ స్థాపించి ఆరువేల మంది కేన్సర్ రోగులను ఆదుకున్న అమృతమూర్తి మేడం క్యూరీ.

రేడియం కనిపెట్టిన ఆనందంలో క్యూరీ దాన్ని పరీక్ష నాళికలో వేసి కోటుజేబులో పెట్టుకుని తిరిగేది.పియరీ చిన్న రేడియం ముక్కను చేతికి కట్టుకునేవాడు.నిప్పుతో చెలగాటమని వారికి ఆ తరువాతే అర్థమయింది.రేడియో ధార్మికత కారణంగా మహామానవి మేరీక్యూరీ 1934 జూలై 4న తుదిశ్వాస విడిచింది.

***ప్రతిరోజూ జ్ఞానాన్ని పొందాలనే తీవ్ర తపనే మానవుణ్ణి ఈనాడు అతడున్న అద్వితీయ స్థితికి లేవనెత్తింది - మేడం క్యూరీ.***

**('మహా మానవి మేరీ క్యూరీ' పుస్తకం నుంచి)**




2024 జనవరి 28న తూర్పుగోదావరి జిల్లా గోదావరి తీరం ఉపాధ్యాయులతో కిటకిటలాడిపోయింది. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలంటూ యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన సభకు వేలాదిగా ఉపాధ్యాయులు పోటెత్తారు. "ఓట్ ఫర్ ఓపిఎస్" నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగిపోయింది. పాత పెన్షన్ విధానం పునరుద్దరించడానికై "సిద్ధం"అంటూ వేలాదిగా పిడికెళ్ళు బిగించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ కెవిటి డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన "పాత పెన్షన్ సాధన సభ" రానున్న సాధారణ ఎన్నికల్లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణను రాజకీయ ఎజండాగా మలిచేందుకు కార్యాచరణ రూపొందించుకుంది. ఈ సభకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే దానిపై స్పష్టమైన హామీ ఇచ్చిన వారికే మద్దతునివ్వాలంటూ నిర్ణయం చేసింది.

సభను ప్రారంభించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ అనేక పోరాటాల ఫలితంగా అమల్లోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో మూడు లక్షలమంది ఉద్యోగులకు సిపిఎస్ పెన్షన్ అమలువుతుందన్నారు. పాత పెన్షన్ విధానంపై రాజకీయ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. క్షిపణికంటే ప్రజాభిప్రాయం శక్తివంతమైందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు అమలుల్లోకి తెచ్చిన జిపిఎస్ కూడా సిపిఎస్ వంటిదేన స్పష్టం చేశారు.

మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ తెచ్చిన వారిని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ 50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం పోలీసుల సహకారంతో అణచివేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల సమావేశాలకు సైతం అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమన్నారు.

సిపిఎం నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ పాత పెన్షన్ కోసం జరిగే పోరాటాకి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఒపిఎస్ మొత్తం సమాజానికి సంబంధించిన అంశమన్నారు. రాష్ట్రంలో రాజకీయపార్టీలు ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం గెలిచిన తరువాత కార్పొరేట్లకు సేవచేయడం ఆనవాయితీగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరణను తమ ప్రజా ప్రణాళికలో చేర్చినట్లు ప్రకటించారు.

సిపిఐ నాయకులు జ్యోతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓపిఎస్ పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓపిఎస్‌కు తమ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ యుటియఫ్ పోరాటానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్‌లో డొల్లతనాన్ని వివరించారు. గ్యారంటీ లేని పెన్షన్‌కు "గ్యారంటీడ్ పెన్షన్" అని పేరు పెట్టారని ఎద్దేవా చేశారు. తమ వైఖరి ఏమిటో సభకు వచ్చి చెప్పాలని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించినా కొన్ని పార్టీలు మాత్రమే హాజరయ్యాయని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల అజెండాలలో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేర్చేందుకు ఫిబ్రవరి ఒకటి నుండి కార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఒపిఎస్‌ను మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంతో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి 12 నుంచి మండల స్థాయిలో ఫిబ్రవరి 18 నుంచి 21 వరకూ నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 25 నుంచి 28 వరకూ జిల్లా స్థాయిలో అన్ని రాజకీయపార్టీల నాయకులను కలిసి వారి మానిఫెస్టోలో ఓపిఎస్ అంశం చేర్చాలంటూ వినతిపత్రాలు ఇవ్వాలని తెలిపారు.



మార్చి ఒకటి నుంచి **ఓట్ ఫర్ ఒపిఎస్** పేరుతో గడప గడపకు ప్రచారం నిర్వహించాలని, మార్చి 15 నుండి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ఆహ్వానించి వారి వైఖరి చెప్పాలంటూ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చర్చావేదికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఒపిఎస్ దేశ వ్యాప్త సమస్యగా మారుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో సిపిఎస్ రద్దు నినాదం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఇపిఎఫ్ 1995 ఉద్యోగులు ఇప్పటికీ కొద్దిపాటి పెన్షన్లతోనే అవస్థలు పడుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఓట్ ఫర్ ఒపిఎస్‌కు ఏ రాజకీయ పార్టీ నుంచీ మద్దతు లభించకపోతే శాసన సభలకు సొంతంగా ప్రతినిధులను పంపేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో ఉన్న సిపిఎస్ బాధితుల వివరాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. విశాల ప్రజా సమీకరణతో ఎవరు ముఖ్యమంత్రి అవ్వాలో నిర్ణయించే శక్తిగా మారాలన్నారు.

**జాడలేని ప్రధాన రాజకీయ పార్టీలు :**

పాత పెన్షన్ సాధన సభకు హాజరై తమ పార్టీ విధానం ఏమిటో చెప్పాలని అధికార పార్టీ వైఎస్ఆర్‌సిపితో సహా తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ (ఆప్), జైభారత్, బిఎస్‌సి పార్టీలను ఆహ్వానించడం జరిగింది. బిజెపి అధ్యక్షురాలు 'వారు మనకు వ్యతిరేకం'అంటూ తప్పించుకోగా వైఎస్ఆర్‌సిపి నాయకులు 'మా సంగతి తెలుసుగా' అంటూ నవ్వేసారు. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు 'మేముకూడా ఆలోచిస్తున్నాం. తప్పనిసరిగా హాజరవుతాం'; కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు 'తప్పనిసరిగా మా మానిఫెస్టోలో చేరుస్తాం, మా ప్రతినిధి వస్తారు' అంటూ బదులివ్వగా; జనసేన నాయకులకు మాత్రం కలిసేందుకు సమయం కేటాయించే తీరిక లేకపోయింది. ఈ ప్రధాన పార్టీలేవీ సభకు హాజరు కాలేదు సరికదా వారి వైఖరి ఏమిటో కూడా ప్రకటించలేదు.

**ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతు :**

ఏపిటిఎఫ్-1938; ఏపిసిపియుఎస్; సమగ్ర శిక్ష ఉద్యోగులతో బాటు వివిధ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు హాజరై మద్దతు పలికారు.

యుటిఎఫ్ సాంస్కృతిక దళం ఉద్యమ గీతాలతో సభికులను అలరించింది. వేలాదిమంది మహిళా ఉపాధ్యాయులు ఈ సభకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.ఎన్.కుసుమకుమారి, కోశాధికారి బి.గోపి మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎస్.పి.మనోహర్ కుమార్, ఎస్.మురళీమోహన రావు, ఎన్.అరుణ కుమారి, ఎస్.ఎస్.నాయుడు, ఎన్.నవకోటేశ్వరరావు, వి.కోటేశ్వరప్ప, కె.ఏ.ఉమామహేశ్వరరావు, రెడ్డి మోహన్‌రావు, టి.అన్నారాము, బి.సుభాషిణి, ఎస్.కిషోర్‌కుమార్, జీవి రమణ, ఎస్.జ్యోతిబసు, వి.శ్రీలక్ష్మి, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ షరీఫ్ లతో బాటు అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వేదికపై ఉన్నారు. రాష్ట్రంలో నలుమూలల నుండి వేలాదిమంది యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**కార్యాచరణ :**

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి 1-7 | : | అన్ని కార్యాలయాలు, స్కూల్స్‌లో "VOTE FOR OPS" పోస్టర్‌తో ప్రచారం |
| ఫిబ్రవరి 5 | : | అన్ని రాజకీయ పార్టీలకు కార్డు క్యాంపెయిన్ |
| ఫిబ్రవరి 12-15 | : | అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులకు ప్రాతినిధ్యం |
| ఫిబ్రవరి 18-21 | : | అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల ఇన్ ఛార్జిలు / అభ్యర్థులకు ప్రాతినిధ్యం |
| ఫిబ్రవరి 25-28 | : | అన్ని పార్టీల జిల్లా స్థాయి నాయకత్వానికి ప్రాతినిధ్యం |
| మార్చి 5-10 | : | స్టిక్కర్స్, బుక్‌లెట్స్‌తో గడపగడపకు ప్రచారం |
| మార్చి 15-30 | : | అసెంబ్లీ అభ్యర్థుల బహిరంగ చర్చా వేదికలు |
| మార్చి 26-30 | : | అన్ని నియోజకవర్గాలలో బైక్ ర్యాలీలు |

# డార్విన్ అంటే అంత వ్యతిరేకత ఎందుకు?



కె.ఎల్.కాంతారావు
జనవిజ్ఞాన వేదిక

అనాది నుండి ప్రపంచంలోని తత్వవేత్తలు, శాస్త్రవేత్తలలో భూమి, భూమి మీద ఉన్న జీవులు, మానవుడు ఎలా సృష్టించబడ్డారనే విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉండేది. మత గ్రంథాలన్నీ ఈ భూమి మీద ఉన్న అన్ని జీవులూ, మానవులతో సహా ఒక మానవాతీత శక్తిచే ఇప్పుడున్న రూపంలోనే ఏకకాలంలో సృష్టించబడ్డాయనీ, అప్పటి నుండి ఇవి ఇలాగే కొనసాగుతున్నాయనీ చెప్పాయి. బైబిల్ ప్రకారం ప్రపంచమంతా భగవంతునిచే ఆరు రోజుల్లో సృష్టించబడ్డది. రామాయణం అరణ్యకాండలో కశ్యప ప్రజాపతికి దేవతలు, దైత్యులు, మానవులు, పశువులు, పక్షులు, పాములు, ఏనుగులు, పెద్ద పులులు, కొండముచ్చులు పుట్టాయని చెప్పారు. మహాభారతం ఆదిపర్వం ఒకటవ అధ్యాయం ప్రకారం బ్రహ్మాండమైన గుడ్డు నుండి ప్రజాపతులు, వస్తువులు, యక్షులు, బ్రహ్మర్షులు జన్మించారు. వారి తర్వాత రాజర్షులు జన్మించారు. ఆ తర్వాత వరుసగా నీరు, భూమి, గాలి, ఆకాశం, సంవత్సరాలు, ఋతువులు, నెలలు, పగలు, రాత్రి ఉద్భవించాయి. ఇలా వివిధ మత గ్రంథాలు సృష్టిని గూర్చి అనేక రకాలుగా చెప్పాయి.

ఈ వాదాలను ఖండిస్తూ ఒకరిద్దరు తత్వవేత్తలు పరిణామం ద్వారా జీవులు అవతరించాయి అనే వాదన ముందుకు తెచ్చాయి. వారు తమ సునిశిత పరిశీలన ద్వారా చేసినా, సరైన రుజువులు చూపలేక పోవడంతో, ప్రజలు ఆ వాదనను అంగీకరించలేదు. ఉదాహరణకు క్రీ.పూ 400 ప్రాంతానికి చెందిన తత్వవేత్త డెమోక్రటిస్, జీవులన్నీ అణువులు కలబోతేననీ, ఉపాయం, ధైర్యం, వేగం కలిగినవి మాత్రం నిలిచాయనీ, వాటి నుండి చాలా కాలం తర్వాత మనిషి ఉద్భవించాడని ప్రకటించాడు. అలాగే క్రీ.పూ 384-322 కాలం వాడైన అరిస్టాటిల్, ప్రాణులు మరింత ఉన్నత దశకు పరిణామం చెందుతాయనీ, అన్నిటిలోకి ఉన్నతమైనవి వానరాలు అనీ, వాటి కంటే ఉన్నత శ్రేణి నరజాతి అనీ ప్రకటించాడు. భవిష్యత్తులో నరజాతి కంటే ఉన్నతమైన ప్రాణులు రావచ్చునని కూడా భావించాడు. చార్వాకులు 'గాలి, నీరు, నిప్పు, నేల ఈ నాలుగే మూల భూతాలు. ఇవి తగిన పాళ్లలో కలవడం వల్లనే ప్రాణులు పుడతాయి' అన్నారు. అంతేకాదు, తమలపాకు, వక్క, సున్నం కలయికతో ఎర్ర రంగు ఎలా పుడుతుందో, జడ పదార్థాలుగా ఉన్న ఆ నాలుగు భూతాల మేళవింపుతో, ప్రాణుల్లో చైతన్యం పుడుతుందని అన్నారు.

పై వారందరూ, వారి వారి వాదనలకు బలమైన సాక్ష్యాధారాలు చూపలేకపోయారు. అయితే, 1859లో బ్రిటిష్ శాస్త్రవేత్త ఛార్లెస్ డార్విన్ జీవ జాతులన్నీ తమకు ముందు జీవించిన జీవుల నుండి పరిణామక్రమం ద్వారా కొత్త జీవులుగా ఆవిర్భవించాయి అంటూ పరిణామ క్రమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. కోతి నుండి మానవుడు ఎలా రూపాంతరం చెందాడనేది రుజువులతో సహా నిరూపించాడు. డార్విన్ పరిణామ క్రమ సిద్ధాంతాన్ని విజ్ఞాన శాస్త్ర ప్రపంచం ఆమోదించింది. రుజువులతో ఉన్న ఏ విషయమైనా ఆమోదించబడడం సహజమే కదా! గత 160 ఏళ్లలో, డార్విన్ వాదానికి అనుకూలంగా మరిన్ని సాక్ష్యాలు, రుజువులుగా ఆధునిక శాస్త్రాలైన మాలిక్యులర్ బయాలజీ, జీవ రసాయన శాస్త్రం, జన్యు శాస్త్రాలు నిలిచి మరింత పరిపుష్టం చేశాయి.

డార్విన్ పరిణామక్రమ సిద్ధాంతాన్ని మొదట మతాచార్యులు, పాలకులు ఆమోదించ లేదు. 'ఏకకాలంలో సృష్టి' వాదాన్నే బలపరచారు. ఎప్పుడైతే డార్విన్ సిద్ధాంతం సత్యమని రుజువులు లభించాయో వీరు 'ఏకకాలంలో సృష్టి' వాదంనుండి క్రమంగా వెనుకకు తగ్గారు. చివరకు 1925లో చర్చి నాయకులు ఈ రెండు వాదాల మధ్య లడాయిని శాశ్వతంగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, డార్విన్‌ను గూర్చి అవమానకరంగా మాట్లాడినం దుకు 2008లో చర్చి క్షమాపణ కోరింది. అయితే, ప్రజల మూఢ నమ్మకాలను పట్టి వుంచాలనే ఆలోచన గల పాలక వర్గాలు ఈ లడాయిని వదలలేదు సరిగదా, ఏదో ఒక రీతిలో కొనసాగిస్తూనే వున్నాయి. 1990 దశకంలో 'తెలివిగల సృష్టి' అనే మరో కొత్త వాదాన్ని ముందుకు తెచ్చారు. ఈ వాదం సృష్టికర్తలు ఫాప్‌మన్, మేయర్ అయినా వారికంటే పాలకులే దాన్ని ప్రచారంలోకి తెచ్చారు. అమెరికా అధ్యక్షుడు బుష్ 'పరిణామక్రమ' వాదాన్ని, 'తెలివిగల సృష్టి' వాదాన్నీ రెండింటినీ

పాఠశాలల్లో బోధించాలి అన్నాడు. అలా రెండు వాదాల్నీ విన్న విద్యార్థులు గందరగోళానికి గురి అవుతారు. అదే పాలక వర్గాలకు కావలసింది కూడా. కాని, ఆశ్చర్యకరంగా, చర్చి ప్రతినిధులు ఈ చర్చలో తల దూర్చడానికి ఇష్టపడక పోవడమే గాక సృష్టి వాదాన్ని శాస్త్రీయ ఆధారాలు గల సిద్ధాంతంగా క్లాసుల్లో బోధించ కూడదని ప్రకటించారు. (ది హిందూ,18.9.2008 )

ఈ పరిస్థితుల్లో భారతదేశ పాలక వర్గం, దానికి నాయకత్వం వహిస్తున్న బిజెపి, ప్రజలలో మూఢ నమ్మకాలు పెంచే అనేక చర్యలు చేపడుతోంది. వారి మంత్రులు సైతం అనేక ప్రకటనలు చేస్తున్నారు. వినాయకుడి కథను అడ్డం పెట్టుకుని వేల సంవత్సరాల కిందట నుండే భారతదేశ శాస్త్రజ్ఞులకు ప్లాస్టిక్ సర్జరీ తెలుసునని రుజువైందంటూ ప్రధానమంత్రే స్వయంగా ప్రకటించడం బాధాకరం. వినాయకుడి కథ కృతయుగంలో జరిగిందని భారతీయ పురాణాలు పేర్కొంటున్నాయి. వాటి ప్రకారం వినాయకుడి కథ జరిగి ఇప్పటికి 22 లక్షల సంవత్సరాలు గడిచాయి. కాని, చరిత్ర, పురాతత్వ శాస్త్రం 22 లక్షల ఏళ్ల క్రితం మానవుడు పచ్చి మాంసం తినే అత్యంత అనాగరిక స్థితిలో ఉన్నాడని నిరూపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సర్జరీ చేయగలిగిన శాస్త్ర విజ్ఞానం ఆనాటికెక్కడిది? 'అది దేవుడి కథ, మేం నమ్ముతాం' అని ఎవరైనా అంటే అది వారి ఇష్టం. ఎవరికీ అభ్యంతరం ఉండదు. కాని ఆ కథలో సైన్సు ఉందంటే నిరూపించమంటాం. ఇక ఇప్పుడు కొత్తగా వీరి దాడి డార్విన్ సిద్ధాంతంపైకి మరలింది. కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రి సత్యపాల్ సింగ్ ఒక వైదిక సమ్మేళనంలో మాట్లాడుతూ 'డార్విన్ పరిణామ వాద సిద్ధాంతం తప్పు. మానవుడు మొదటి నుండి మానవుడుగానే వున్నాడు' అన్నారు. అంతకంటే ముఖ్యంగా ఆయన చేసిన వాదన ఏమిటంటే, 'మన పూర్వీకులు కోతి మానవుడుగా మారడాన్ని ఎవరూ చూడలేదు. మన అమ్మమ్మలు, తాతయ్యలు అలాంటి విషయాలు ఎప్పుడూ చెప్పలేదు' అన్నారు. అయినా ఇదేమి వింత? ప్రపంచం మొత్తంలోని శాస్త్ర లోకం అంతా సాక్ష్యాలు, రుజువులతో కూడిన డార్విన్ సిద్ధాంతాన్ని ఆమోదిస్తుంటే, మన అమ్మమ్మలు, తాతయ్యలు చెప్పలేదనే కారణంతో ఆ విజ్ఞాన విషయాన్ని తిరస్కరిస్తామా? కేవలం వాళ్లు చెప్పినవే అంగీకరిస్తామా? అలా అయితే పావురాళ్లు, ఎలుకలు, పులులు, మనుషులు ఒకరితో ఒకరు మాట్లాడు కున్న పంచతంత్ర కథలు వాస్తవమని అంగీకరించాలి. ఎందుకంటే అవి తాతయ్యలు, బామ్మలు చెప్పిన కథలు గదా!

**కేంద్రమంత్రికి డార్విన్‌పై అంత కోపం ఎందుకు?**

డార్విన్ పరిణామ వాదపు వెలుగులో పరిశోధన చేసిన శాస్త్రవేత్తలు ఇప్పటికి 44 లక్షల సంవత్సరాల క్రితం కోతి దశ నుండి వెన్నెముక నిటారుగా కలిగిన మానవుడు పరిణామం చెందాడనీ, 20 వేల సంవత్సరాల కిందటి వరకూ అత్యంత అనాగరికుడుగా జీవించాడనీ చెబుతూ అందుకు రుజువులుకూడా చూపారు. ఎప్పుడైతే మానవుడు నిప్పును తయారుచేయడం నేర్చుకున్నాడో, అప్పటి నుండే మానవ నాగరికత అభివృద్ధి చెందిదనీ, 5 వేల సంవత్సరాల క్రితమే మిద్దేలు, మేడలు కట్టే నాగరికత మానవ సమాజంలో అభివృద్ధి అయిందనీ నిరూపించారు. దీనిని అంగీకరిస్తే 22 లక్షల సంవత్సరాల క్రితం ప్లాస్టిక్ సర్జరీ మనవాళ్లు చేశారనే విషయం, అలాగే త్రేతాయుగ కాలంలో (అంటే ఇప్పటికి 9 లక్షల సంవత్సరాల క్రితం) బంగారు కిరీటాలు ధరించినవారూ, బంగారు మేడలలో నివసించేవారూ ఉన్నారనే విషయాలు ప్రజల నమ్మకాలలోనే మిగిలిపోతాయి. మన పాలకులు నిర్మించదలచుకున్న సమాజం ఇది కాదు. పాలకుల భావజాల సిద్ధాంత వేత్త ఆశీష్ నంది సమాజాన్ని గూర్చి చెబుతూ 'ప్రజల దృక్పథంలో మార్పు రావాలి. కాని ఆ మార్పు అశాస్త్రీయ దృక్పథం నుండి శాస్త్రీయ దృక్పథానికి మాత్రం కాదు. సైన్సు ఆధిపత్యాన్ని అంగీకరించే దృక్పథం నుంచి మానవ ఔన్నత్యాన్ని, ఆ ఔన్యాత్యానికి పునాది వేసే జీవిత పరిస్థితులను మళ్లీ ప్రచారంలోకి తీసుకొని వచ్చే దృక్పథానికి ఆ మార్పు రావాలి. ఆ పునాదిలో అనేక సంప్రదాయాలు, మతం, పురాణ గ్రంథాలు ఉంటాయి' అన్నారు. (మెయిన్ స్ట్రీమ్ పత్రిక 10.10.1981 )

ఆశీష్ నంది ఎంత స్పష్టంగా చెప్పారంటే సైన్సు ఆధిపత్యాన్ని అంగీకరించే దృక్పథం వద్దట! పురాణ గ్రంథాలు పునాదిగా గల సమాజం కావాలట! అసలు సైన్స్ అంటే ఏంటి? నిరూపించబడిన విషయాల సమాహారం కదా! దానిని వదిలివేస్తే సమాజం ఏమవుతుంది? ప్రజలు రుజువులు లేని విషయాలనే అంగీకరిస్తే, మనం మరల మధ్య యుగాలలోనికి పోమా? మూఢ నమ్మకాలలో కూరుకుపోమా? మన పాలకులకు సైన్సు అందించే అన్ని ప్రయోజనాలూ కావాలి. సైన్సు అందించిన ఎసి కార్లూ, విమానాలూ, సెల్‌ఫోన్లూ, అన్నీ కావాలి. కాని సైంటిఫిక్ థియరీలు మాత్రం వద్దు. అలా శాస్త్రీయ ప్రపంచానికి తలుపులు బార్లా తీసిన డార్విన్ అంటే వారికి అందుకే అంత కోపం. ప్రజలు దీనిని అర్థం చేసుకోవాలి. శాస్త్రీయ దృక్పథం మీద ఆధారపడిన సమాజం కోసం కృషి చేయాలి. అలాంటి సమాజాన్ని వ్యతిరేకించే వారి గుట్టు రట్టు చేయాలి. శాస్త్రీయ విజ్ఞానం మీద ఆధారపడిన మహోన్నత భారతదేశం కోసం నిర్విరామ కృషి చేయాలి. ⌑

# అంగన్‌వాడీల చారిత్రాత్మక పోరాటం



- సుబ్బారావమ్మ
రాష్ట్ర ప్రధానకార్యదర్శి - అంగన్‌వాడీ

న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం బుజ్జగింపులు, అదిరింపులు, బెదిరింపులు ఎదిరించి విశాల మద్దతుతో 42 రోజులపాటు నిరవధిక సమ్మెచేసి అంగన్‌వాడీలు చారిత్రాత్మక విజయం సాధించారు. రాష్ట్రంలో ఉన్న లక్షా మూడువేలమంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు కుటుంబ సభ్యులతో సహా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నడిపారు.

సమ్మె సైరన్ మ్రోగించే ముందు గ్రామస్తుల్లో, లబ్ధిదారుల్లో విస్తృత ప్రచారం చేయడం వలన వారంతా ఈ ఉద్యమానికి అండగా నిలిచారు. సమ్మె దీర్ఘకాలికంగా కొనసాగినప్పటికి అంగన్వాడీలు ప్రజలకు చేసే సేవలు, వారి శ్రమ, కష్టాలు, ఇబ్బందులు ప్రతి ఒక్కరికి తెలియటానికి ఈ పోరాటం ఉపయోగపడింది. అందువల్లనే అంగన్వాడీల సమ్మెకు విశాల మద్దతు లభించింది. 42 రోజుల పాటు సాగిన ఈ ఉద్యమానికి ప్రజలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, సామాజిక సంఘాలు, వామపక్ష పార్టీలు, వివిధ రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చారు.

**ఉవ్వెత్తున సాగిన పోరాటం :** 2023 డిశంబర్ 12 నుండి మూడు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభమైంది. రాష్ట్రం వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లలో 99% సెంటర్లు మూతపడ్డాయి. తొలుత ప్రాజెక్టు ఆఫీసులు, మండల కేంద్రాలు వద్ద ప్రారంభమైన ధర్నాలు, కాలం సాగేకొద్ది ఛలో కలెక్టరేట్లు, రాష్ట్ర వ్యాప్త సామూహిక నిరాహారదీక్షల వరకు కొనసాగాయి. ప్రతి రోజు వేలమంది అంగన్వాడీలు పోరాటంలో భాగస్వాములయ్యారు. ఏ రోజుకు ఆ రోజు సంఘం ఇచ్చిన ప్రతి పిలుపును 100 శాతం విజయవంతం చేసారు. ప్రయాణ చార్జీలు తామే భరించి స్వచ్ఛందంగా సమ్మె శిబిరాలలో పాల్గొన్నారు.

తమ స్వంత ఖర్చుతో శిబిరాలు నడుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోరాటానికి డబ్బులు ఇస్తామన్నా, భోజనాలు పెడతామన్నా తిరస్కరించారు. సాటి ప్రజా సంఘాల సహకారం మాత్రమే తీసుకున్నారు. అన్ని సంఘాలను ఆకర్షించే విధంగా ఆదర్శవంతమైన పోరాటం నడిచింది. యావత్ కార్మిక వర్గం అంగన్వాడీలు పోరాటంలో గెలవాలని కోరుకున్నారు.

**ప్రారంభం నుండే బెదిరింపులు :** సమ్మె ప్రారంభించిన తొలి రోజు నుండే ప్రభుత్వం, అధికారుల వైపు నుండి బెదిరింపులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ చర్యలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వర్కర్లకు మనోధైర్యం కల్పించారు. అంగన్వాడీలు "ఒళ్లు బలిసి రోడ్డుమీదకి వచ్చారు" అని బొబ్బిలి ఎంఎల్ఏ చేసిన వ్యాఖ్యానాలు అంగన్‌వాడీలలో కసి పెంచాయి. విజయనగరం జిల్లాలో రాస్తారోకోలు జరిగాయి. ఎంఎల్ఏ ఇల్లు ముట్టడించారు. రాష్ట్ర వ్యాపితంగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నిరసనలు జరిగాయి.

ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెను విచ్ఛిన్నం చెయ్యడానికి సెంటర్లను బలవంతంగా తెరిపించే ప్రయత్నం చేసింది. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు, అధికారులు, అధికార పార్టీ కార్యకర్తలు చేసిన ప్రయత్నాలను ఉపాధ్యాయులు, ప్రజలు అడ్డుకున్నారు. తాళాలు బద్దలుగొట్టకుండా సెంటర్ల ముందు ముళ్ల కంచలు, ఇనుప కంచెలు వేశారు. "మా టీచర్, ఆయా వస్తేనే మేము సెంటర్లకు వస్తాం"అంటూ పిల్లలు చెప్పారు.

ఐసిడిఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీచేసినా భయపడకుండా సమ్మెను కొనసాగించారు. ఉద్యోగాల నుండి తొలగిస్తామని షోకాజ్ నోటీసులు జారీ చేసినా బెదరకుండా నిలబడ్డారు. అంగన్వాడీ సమ్మె ఎంత న్యాయబద్ధమైందో వివరంగా తెలియజేస్తూ లక్షమంది అంగన్వాడీలు ఐక్యంగా షోకాజు నోటీసులకు ధీటైన సమాధానం ఇచ్చారు. తిరస్కరించారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెపై ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలు తొలిగిస్తామని బెదిరించి అభాసు పాలైంది.

**పెరిగిన చైతన్యం :** ఈ సమ్మె కాలంలో అంగన్వాడి ఉద్యోగుల్లో ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వచ్చాయి, సొంతంగా పాటలు రాసేవారు, పాడేవారు కొందరు, నాటికలు వేసేవారు, స్క్రిప్టులు వ్రాసేవారు ఇలా ఎంతోమంది కళాకారులు వెలుగులోకి వచ్చారు. అందరూ ఒకే చోట ఉండడం కారణంగా ఎదిరించే ధైర్యం, పోరాడాలనే కసి, ఆత్మవిశ్వాసం అంగన్వాడీ ఉద్యోగులలో పెరిగాయి.

పండగలు సైతం లెక్కచేయకుండా క్రిస్మస్, జనవరి ఫస్ట్, భోగి, సంక్రాంతి, కనుమ వంటి పండుగలు, కుటుంబ సభ్యులు పుట్టినరోజు వేడుకలు టెంట్ల క్రిందే జరుపుకున్నారు. ఇది అంగన్వాడీల మధ్య ఐక్యత మరింత పెంచటానికి, స్ఫూర్తినివ్వడానికి ఉపయోగపడింది.

**విశాల మద్దతు :** అంగన్వాడీల సమ్మె ప్రారంభం నుంచి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేసే దిశలో కాకుండా సమ్మె విచ్ఛిన్నం చేయడానికి రకరకాల చర్యలు చేపట్టింది. దీనితో రాష్ట్రంలోని కార్మిక, ప్రజాసంఘాలు, వామపక్షపార్టీలు అంగన్‌వాడీలు అండగా నిలబడ్డారు. ప్రభుత్వ ఉన్నతాధికారులకి వినతిపత్రాలు ఇచ్చారు. మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, జాతీయ రహదారిపై బైటాయింపులు, నిరసనలు చేసారు. ప్రజాసంఘాలు నిధులు వసూలు చేసి అపూర్వ మద్దతు ప్రకటించాయి.

**మంత్రివర్గ ఉప సంఘంతో జరిగిన చర్చల సారాంశం :** అంగన్వాడీలు సమ్మె ప్రారంభించిన తర్వాత మొత్తం 7 సార్లు మంత్రివర్గ ఉపసంఘం, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరిగాయి. విద్యాశాఖ, ఆర్థిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, ఐసిడిఎస్ ఉన్నతాధికారులు ఈ చర్చలలో పాల్గొన్నారు. మొదట రెండుసార్లు జరిగిన చర్చలలో రాష్ట్రంలో డబ్బులు లేవని, వేతనాలు పెంచ లేమంటూ డిమాండ్లను తిరస్కరించారు. తర్వాత 2019లో వేతనాలు పెంచామని, ఐదేళ్ళకొకసారే వేతనాలు పెంచుతామని కాబట్టి ఇప్పుడేమీ పెంచలేమన్నారు. దశల వారీగా సమ్మె ఉధృతంగా కొనసాగుతున్న క్రమంలో హెల్పర్ల ప్రమోషన్ వయస్సు 50 సం॥లకు, రిటైర్మెంట్ వయస్సు 62 సం॥లకు పెంచుతూ జీఓలు ఇచ్చారు. టిఎ బిల్లులు ప్రతి నెలా క్లయిమ్ చేసుకునేందుకు అంగీకరించారు. గ్రాట్యూటీ పెంచారు, కాని వేతనాలకు సంబంధించి నిర్ధిష్టమైన హామీ లేని కారణంగా సమ్మె కొనసాగింది.

**పోరాటం ఉధృతం :** జనవరి 5 నుండి ప్రారంభమైన 24 గంటల దీక్షలలో వందలాది అంగన్‌వాడీలు రాత్రి, పగలు తేడా లేకుండా పాల్గొన్నారు. అయినా ప్రభుత్వం మొండి వైఖరి అవలభించడంతో ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవటానికి జనవరి 17 నుండి రాష్ట్ర కేంద్రంలో నిరవధిక దీక్షలు చేపట్టారు. నిరవధిక దీక్షలో పాల్గొన్న 15మంది ఆరోగ్యాలు క్షీణిస్తున్న దశలో పోలీసులు దీక్షను భగ్నం చేసారు. రాష్ట్ర ప్రధాన నాయకత్వాన్ని బలవంతంగా హాస్పటల్‌లో చేర్చి సెలైన్లు ఎక్కించారు. దీనితో జనవరి 22న కోటి సంతకాలతో జగనన్నకు సమస్యలు విన్నవిద్దామని వేల మంది అంగన్వాడీలు విజయవాడకి బయలుదేరారు. అదేరోజు విజయవాడలో పోలీసులు నిరహారదీక్ష శిబిరంలో లైట్లు తీసివేసి, టెంట్లు పీకివేసి హడావిడి చేసారు. బిఆర్‌టిఎస్ రోడ్‌లో ఉన్నవారిని అక్రమంగా అరెస్టులు చేశారు, సిఐటియు నాయకులపై లాఠీచార్జ్ జరపడంతో వందలాది మందికి దెబ్బలు తగిలాయి. అనేకమంది హాస్పటల్ పాలైనారు. చివరికి రాత్రి 10 గంటలకు మంత్రులు, అధికారులు చర్చలకు పిలిచి వేతనాల పెంపు విషయంలో జూలైలో ఉభయులకు ఆమోదయోగ్యమైన విధంగా వేతనాలు పెంచుతామని వ్రాతపూర్వక అంగీకారం తెలియజేయడంతో సమ్మె ముగిసింది.

**చర్చలలో అంగీకరించిన అంశాలు**

1. యూనియన్లకు, ప్రభుత్వానికి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన విధంగా అంగన్వాడీలకు వేతనాలు జూలైలో పెంచడానికి వ్రాతపూర్వకంగా ఇచ్చేందుకు అంగీకరించారు.
2. గ్రాట్యూటీకి సంబంధించి కేంద్రానికి సిఫార్సు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఉద్యోగ విరమణ సమయంలోఇచ్చే ప్రయోజనాన్ని వర్కర్లకు రూ.50,000 నుంచి 1.20 లక్షలు, హెల్పర్స్కు రూ.60,000లు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.
3. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో ఇస్తామని అంగీకరించారు. త్వరలో జీవో ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.
4. సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. సర్వీసులో ఉండి మరణించిన వారికి అంగన్వాడీ భీమా లేదా వైయస్సార్ భీమా అమలు చేస్తామని అంగీకరించారు. మట్టి ఖర్చులు రూ. 20,000 ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.
5. హెల్పర్ల ప్రమోషన్ వయస్సు 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు పెంచాలని నిర్ణయించారు. ప్రమోషన్లకి నిర్దిష్ట మైన నిబంధనలు రూపొందిస్తామని అంగీకరించారు.
6. 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టి.ఏ.బిల్లులు అమౌంట్ కేంద్రం ఇచ్చినప్పుడు అందరికీ ఇస్తామని, ఈ నెలనుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నెలకు వర్కర్లకు ఒక టి.ఏ, ఆయాకు రెండు నెలలకు ఒక టి.ఏ. చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. జి.ఓ కూడా ఇచ్చారు.
7. ఉద్యోగ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్ళ కు పెంచారు.
8. గ్రేడ్ -2 సూపర్వైజర్ పోస్టులకు పరీక్ష నిర్వహించి పెండింగ్ లో ఉన్న 164 పోస్టులు ఏప్రిల్ నాటికి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.
9. అమలులో వున్న నాలుగు యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చేందుకు నిబంధనలు రూపొందిస్తామన్నారు.
10. వేతనంతో కూడిన మెడికల్ లీవ్, వైయస్సార్ సంపూర్ణ పోషణ, మెనూ చార్జీలు, మెనూ పెంపు, గ్యాస్, తదితర సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి చర్చించి నిర్ణయిస్తామన్నారు.
11. సమ్మె కాలానికి జీతాలు చెల్లించడానికి, సమ్మె సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. కక్షసాధింపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడదని మంత్రుల బృందం తెలియజేసింది.

అంగీకరించిన అన్ని అంశాలు కూడా మూడు రోజుల్లో మినిట్స్ కాపీని అందిస్తామని తెలియజేశారు. ఈ విధంగా 42 రోజుల పాటు సాగిన అంగన్‌వాడీ సమ్మె మొత్తం 11 డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించడంతో విజయవంతంగా ముగిసింది. సహకరించిన అన్ని ప్రజాసంఘాలకు, ప్రజలకు, కార్మిక వర్గానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ¤

# ఏది ప్రామాణికం

ఎన్.వెంకటేశ్వర్లు
రాష్ట్ర అధ్యక్షులు
యుటియఫ్

నడిసముద్రంలో ఒడ్డుకు చేరే దిక్కు తెలుసుకోవడానికి అయస్కాంత దిక్సూచి ఉపయోగపడుతుంది. అదే అడవిలో, ఎడారి మధ్యలో ఎటు పోవాలో తెలియక పోతే సూర్య, చంద్రుని ఆధారంగా గమ్యం చేరతాము. సమాజంలో నివసిస్తున్న మనం ఈ సమాజంని ఎలా చూడాలి. ఈ సమాజంలో ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించాలి. ఈ సమాజం ఇంతే ఇది స్థిరం. మనం ఏమి చేయలేం అనుకునే వాళ్ళు ఉన్నారు. కాదు, సమాజం నిరంతరం చలిస్తుంది. మనం మార్చుకోవచ్చు అని చెప్పే వాళ్ళు ఉన్నారు. ఇలా మానవ సమాజం రెండుగా విభజన చెందింది. ఎవరు వాదన వారు చెప్తున్నారు. దాని చుట్టూ తత్వాలు, సిద్ధాంతాలు, రాద్ధాంతాలు ఏర్పడ్డాయి. ఏర్పడుతూనే ఉన్నాయి. ఏది ప్రామాణికం.

**ఎలా చూడాలి**

జంతువులన్నీ ప్రకృతిని పరిశీలిస్తాయి. కేవలం ఆహారం కోసం. ప్రత్యుత్పత్తి కోసం. రక్షణ కోసం. జంతువు తమ పరిసరాలను పరిశీలిస్తాయి. అయితే పరిశీలన పట్ల ఆశ్చర్యాన్ని పొందవు. ఆ పరిశీలన ద్వారా గ్రహించిన జ్ఞానాన్ని విశ్లేషించుకుని తమ జీవన విధానానికి అనుగుణంగా మార్చుకోలేవు. 200 కోట్ల సంవత్సరాల నుంచి గొంగలి పురుగు భూమి మీద ఉంది. ఏ మార్పు లేదు. కానీ మానవుడి దేహం కొన్ని వేల సంవత్సరాల లోనే అనేక మార్పులకు లోనైంది. ఎందుకు? ఐదు కేజీల ఒక పెద్ద రాయి, కేజీ చిన్నరాయి ఎత్తైన భవనం నుంచి ఒకేసారి వదిలేస్తే... ముందు ఏది భూమి మీద పడుతుంది. సహజంగా బరువైన రాయి త్వరగా భూమి మీద పడుతుంది అని ఎక్కువ మంది నమ్ముతారు. మరి ఏది ముందు పడుతుంది ఏది వెనక పడుతుంది ఎలా? నిరూపించటం కనుక దేనికైనా ప్రామాణిక కొలత ఏది? పరిశీలన, ప్రశ్న, ఊహ ప్రయోగం. అనే నాలుగు పద్ధతుల ద్వారా నిర్ధారించు కొంటాము. ఇలా నాలుగు పద్ధతులు కలిసి నిర్ధారించుకున్న తర్వాతే ఒక విషయం మీద సమగ్రత వస్తుంది. ఇదే ప్రామాణికం.

**పరిశీలన**

మన చుట్టూ ఉన్న ప్రకృతిని పరిశీలించడం జ్ఞానేంద్రియాలు మీద ఆధారపడి ఉండటమే కాదు. కొన్ని నిర్ధారణల మీద కూడా ఆధారపడి ఉండాలి. ఒక వస్తువుని పరిశీలించటం అంటే తన పొడవు వెడల్పులు; ఘన, ద్రవ, వాయు స్థితి; కాలం, స్థలం ఆధారంగా ఒక అంచనాకు రావాలి.

**ప్రశ్న**


ప్రశ్నలకు సమాధానం వెతుక్కోవడం నుంచే విజ్ఞానం పుట్టింది. చుట్టూ పరిసరాలను పరిశీలించి అలా ఎందుకు ఉంది. ఆ పువ్వు రంగేమిటి.ఇలా ఎందుకు ఉండకూడదు. ఈ వర్షం చినుకులు, ఆ సూర్యుడు, చంద్రుడు ఎవరు. కొద్ది కాలం వస్తువులన్నీ కనిపిస్తున్నాయి కొద్దికాలం వస్తువులు ఏమి కనపడకుండా కటిక చీకటిగా ఉంటుంది. ఇలాంటి ప్రశ్నలు మనిషిని ఉక్కిరి బిక్కిరి చేశాయి. ప్రశ్న నుంచే ఒక్కొక్కటి ఒక్కొక్కటి అన్వేషించు కుంటూ పరిశీలన చేస్తూ, ప్రశ్నించు కుంటూ ఒక కొత్త ఆవిష్కరణలను చేశారు. అందుకని జంతువుల కంటే మనిషి విలక్షణమైన లక్షణాన్ని పొందాడు. సూర్యుడు నుంచి భూమి మూడవ స్థానం,బుధుడు ఒకటవ స్థానంలో ఉంటుంది. అలా కాకుండా భూమి ఒకటవ స్థానంలో, బుధుడు మూడో స్థానంలో ఉండి ఉంటే జీవం బుధుడు మీద మాత్రమే ఉండి మిగిలిన గ్రహాల మీద జీవులు ఉన్నాయో లేవో ప్రయోగాలు జరుగుతున్నాయి అని మనం చదువుకునే వారం. భూమి యొక్క ద్రవ్యరాశి, బుధుడు ద్రవ్యరాశిని పరిధిలోకి తీసుకుంటే బుధుడు తర్వాతే భూమి ఉంటుంది. ఇది శాస్త్రీయ పరిశోధన. ఈ ప్రశ్నలు లేకపోతే జంతువు నుంచి మనిషి వేరుపడేవాడు కాదు. ఈ ప్రశ్న లేకపోతే నిప్పుని సొంత అవసరాలకు మనిషి వాడుకునేవారు కాదు. ఈ ప్రశ్న లేకపోతే చక్రాన్ని కనుగొనడం అసాధ్యమైయ్యేది. ప్రశ్న లేకపోతే ఆవిరి యంత్రం, విద్యుత్ లేదు. ప్రశ్న మనిషిని నిటారుగా నిలబడేటట్లు చేసింది. ప్రశ్న లేకుండా ఏదీ లేదు. అలాంటి ప్రశ్నలను చంపేస్తున్నారు. అంటే అభివృద్ధిని ఆటంకపరుస్తున్నారు.

**ఊహ**

పరిశీలన ప్రశ్న తర్వాత ఇలా ఉండొచ్చు అని ఊహించాలి. అప్పటికే శాస్త్రీయ పద్ధతిలో రుజువైన సిద్ధాంతాలను సూత్రాలకు వ్యతిరేకంగా ఊహించుకోకూడదు. ఊహలు నిజమా, అబద్ధమా ప్రయోగం ద్వారా తెలుసుకోవాలి. అయితే చాలామంది పరిశీలన, ప్రశ్న, ఊహ దగ్గర ఆగిపోతారు. ఊహించింది అంతిమంగా భావించి విజ్ఞానం మొత్తం సంపాదించినట్లు సంతృపడతాడు. పగలు రాత్రి రావడానికి ప్రజలు పరిశీలించారు. ఇలా ఎందుకు జరుగుతుంది అని ప్రశ్నించుకున్నాక సూర్యుడు తూర్పున ఉదయించడం పశ్చిమాన అస్తమించడం ప్రజలు గమనించారు. ఎందుకు ఇలా అని ప్రశ్న వచ్చింది. దీనికి ఒక ఊహాత్మకమైన సమాధానం ఏమంటే ప్రతిరోజు ఒక కొత్త సూర్యుడు తూర్పున పుట్టి సాయంత్రానికి పశ్చిమాన అంతమవుతాడు అని. భూమి బల్లపరుపుగా ఉందని ప్రారంభంలో ఊహించుకున్నారు. తర్వాత అది గుండ్రంగా ఉందని నిరూపించ బడింది. భూమి గుండ్రంగా ఉందని చెప్పిన గెలీలియోను శిక్షించారు. ఊహ తప్పని తెలిపే బ్రూనే కొత్త ఊహలు చేపట్టాలి అది రుజువు మీద ఆధారపడి ఉండాలి.

**ప్రయోగం**

సైన్స్ పద్ధతికి కీలకమైనది ప్రయోగం ద్వారా రుజువైనదే శాస్త్రం. ఒక ప్రయోగాన్ని చేయటానికి కొన్ని రాశులను స్థిరంగా ఉంచుతారు. కొన్ని రాశులను మారుస్తూ ఉంటారు. ప్రయోగాన్ని పదే పదే పలు పరిస్థితుల్లో చేస్తారు. నిర్దిష్ట పరిస్థితులు చేసిన ప్రయోగం ఎవరు చేసినా ఎన్నిసార్లు చేసినా అవే ఫలితాలు వస్తాయి. బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిసన్ ఎన్నోసార్లు అపజయాలు తర్వాత విజయాన్ని సాధించాడు. మానవుడు తన జీవన పోరాటంలో ప్రకృతితో తలపడి సంపాదించిన విజ్ఞానం ఇలాగే విస్తరించింది. ఎన్నో శాఖలుగా బలపడింది కొన్ని వందల సూత్రాలు సిద్ధాంతాలు నియమాలు భావనలు ఊహలు పుట్టాయి అయితే నిరూపితమైన అంశాలే నిలబడ్డాయి. ఈరోజు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఏది ప్రామాణికమంటే పరిశీలించడం, ప్రశ్నించడం ఊహించటం, దాని ప్రయోగం ద్వారా నిరూపించటం శాస్త్రీయ పద్ధతి. ఈ పద్ధతి ద్వారానే ఈనాటి సమాజాన్ని కూడా మనం విశ్లేషించుకోవాలి.




# సెల్‌ఫోన్ వినియోగం పెరుగుదల విద్యానాణ్యత తరుగుదల

**- అసర్ రిపోర్ట్**

మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయో వెల్లడించే అసర్-2023 నివేదిక జనవరి 2024లో తన సర్వే ఫలితాలను విడుదల చేసింది. ప్రథమ్ అనే సంస్థ 2005 నుంచి గ్రామీణ భారతంలో విద్యావ్యవస్థ తీరుతెన్నులను, విద్యార్థుల నైపుణ్యాలను అధ్యయనం చేస్తోంది. సంవత్సరం విడిచి సంవత్సరం కొన్ని ప్రాథమిక పరిశీలనాంశాలను గీటురాళ్లుగా పెట్టుకొని విద్యార్థులను కలిసి మాట్లాడుతోంది. గతేడాది అక్టోబరులో 'బియాండ్ బేసిక్స్' పేరుతో అసర్ -2023 సర్వేను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, 28 జిల్లాల్లో, 1664 గ్రామాల్లో 17 భాగస్వామ్య సంస్థలతో కలిసి 14-18 మధ్య వయస్కులు 34,745 మందిని సర్వే చేసింది. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం, ఖమ్మం జిల్లాలను అధ్యయనానికి ఎంచుకొంది. అన్ని రాష్ట్రాల కన్నా కేరళ ప్రమాణాలు అనేక అంశాల్లో మెరుగ్గా నమోదయ్యాయి. విద్యారంగంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధ అధ్యయన ఫలితాల్లో ప్రతిబింబించింది.

**ఎస్.పి.మనోహర్‌కుమార్**
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఈ సర్వేలో బేసిక్స్ అయిన రెండో తరగతి పాఠ్యపుస్తకంలోని పదాలు, చిన్న వాక్యాలను చదవడం,చిన్నచిన్న భాగాహారాలు చేయడం, ఆంగ్లవాచకంలోని చిన్న వాక్యాలను చదవడం,సమయం చెప్పడం, బరువులను కొలవడం, సులభమైన పొడవులను లెక్కించడం, అదేవిధంగా స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం పై సర్వే నిర్వహించబడింది.

సర్వే ఫలితాలను చూసినపుడు14-18 వయసుకలిగిన వారిలో 86.8% మంది పాఠశాలలో నమోదు అయివున్నారు.14 సంవత్సరాల వయసుకలిగిన వారిలో 3.9%మంది, 18 సంవత్సరాల వయసుకలిగిన వారిలో 32.6%మంది నమోదు కాని వారుగా ఉన్నారు.

14-18 ఏళ్ల వయసు వారిలో చూస్తే.. 24.5 శాతం విద్యార్థులు రెండో తరగతి పాఠ్య పుస్తకంలోని పదాలు, వాక్యాలను చదవ లేకున్నారు. 41.8 శాతం మంది చిన్నచిన్న భాగాహారాలు చేయ లేకున్నారు. 27.3 శాతం మంది ఆంగ్ల వాచకంలోని చిన్న వాక్యాలను చదవడానికి ఇబ్బంది పడుతున్నారు. 38.3 శాతం మంది సమయం కూడా చూసి చెప్పలేక పోయారు. బరువులను కొలవడం 40.9 శాతం మందికి రావడం లేదు. సులభమైన పొడవులను లెక్కించడం 8.2 శాతం మందికి, కష్టమైన వాటిని లెక్కించడం 36.9 శాతం మందికి తెలియదు. 7.8 శాతం మంది బాలురు, 5.5శాతం మంది బాలికలు మొత్తంగా 6.7 శాతం మంది విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లడం లేదు. 25.4 శాతం మంది విద్యార్థులు గత నెలలో 15 అంతకంటే ఎక్కువ రోజులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లకుండా పనులకు వెళుతున్నారు. 30 వేల ఇళ్లల్లో సర్వే జరిపితే, సుమారు 27 వేల ఇళ్లల్లో స్మార్టుఫోన్లు ఉన్నాయి. 92 శాతం యువ విద్యార్థులు వాటిని వినియోగిస్తున్నారు. ఈ సంఖ్యలో అబ్బాయిలదే అత్యధిక భాగం. 84.4 శాతం మంది విద్యార్థుల ఇళ్లలో స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నాయి. 88.4 శాతం మంది విద్యార్థులు వాటిని వినియోగిస్తున్నారు. వీరిలో అధికశాతం మంది సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ వీడియోలు చూడటంలో మాత్రం నిష్ణాతులే.


ఇక రిటెన్షన్ చూస్తే 2.1 శాతం మంది బాలురు, 0.5 శాతం మంది బాలికలు మొత్తంగా 1.3 శాతం మంది విద్యార్థులు పాఠశాలకు, కళాశాల విద్య స్థాయి వరకు వెళ్లడం లేదు. 32.1 శాతం మంది బాలురు, 12.1 శాతం మంది బాలికలు మొత్తంగా 22.8 శాతం మంది విద్యార్థులు గత నెలలో 15 అంతకంటే ఎక్కువ రోజులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లకుండా వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు వెళుతున్నారు. 83.4 శాతం మంది విద్యార్థుల ఇళ్లలో స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నాయి. 86.5 శాతం మంది విద్యార్థులు వాటిని వినియోగిస్తున్నారు.

విద్యార్థుల భవిషత్ ఉద్యోగం ఆసక్తి గురించి సర్వే నిర్వహించగా ఐపీఎస్ 1.2 శాతం, ఐఏఎస్ 1.5 శాతం, డాక్టర్ 2.8 శాతం, ఉపాధ్యాయ వృత్తిపై 3 శాతం మంది మాత్రమే ఆసక్తి కనబరిచారు. సైన్యంలోకి వెళ్లేందుకు ఎక్కువగా మొగ్గు చూపారు. ఆర్మీకి 23.6 శాతం మంది ఆసక్తి కనబరచగా.. ఆ తర్వాత అత్యధికంగా 13.2 మంది విద్యార్థులు పోలీసు ఉద్యోగం చేసేందుకు ఉత్సుకత కనబరిచారు.

ఐదేళ్ల క్రితం 2017లో చేసినట్టే 14-18 మధ్య వయస్కులపై పరిశీలనలు జరిపింది. అప్పటి ఫలితాలకంటే ఏమాత్రం భిన్నంగా నేటి సర్వే ఫలితాలు మెరుగ్గా ఏమీ లేవు.చాలా రాష్ట్రాల్లో గ్రామీణ విద్యాప్రకాశం మసకబారి కనిపిస్తోంది. పదేళ్ల పాటు విద్యాభ్యాసం కొనసాగాక కూడా విద్యార్థుల్లో కనీస పఠన, గణన, దైనందిన వ్యవహార సామర్థ్యాలు కనపడడం లేదు. జీవన నైపుణ్యాలు అలవడాల్సిన దశలో ఉన్న విద్యార్థులకు సాధారణ తెలివిని కూడా మన విద్యావ్యవస్థ ఇవ్వలేకపోతోందని అర్థం అవుతుంది.

కొన్ని దశాబ్దాలుగా ప్రయివేటు విద్యకు పెద్ద పీట వేసి, సర్కారు విద్యకు చెదలు పట్టించిన పాలకుల నిర్లక్ష్యమూ, బాధ్యతారాహిత్యమూ ఇందుకు ప్రధాన కారణం. విద్యాసంస్థల్లో ఏళ్ల తరబడి ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం, నియమించినా కాంట్రాక్టు పోస్టులకే పరిమితం చేయడం, సిలబస్ మార్పు, బోధనా భాషగా మాతృభాషను తీసివేయడం, బోధనాపరమైన సదుపాయాలను

(తరువాయి 14వ పేజీ)




మండలిలో మాస్టారు పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రసంగాల సంకలనం పుస్తక ఆవిష్కరణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనవరి 21న గుంటూరులో జరిగింది.

నాలుగు వందల పేజీల ఈ పుస్తకంలో 16 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఎంఎల్‌సిగా విఠపు బాల సుబ్రహ్మణ్యం చేసిన ఉపన్యాసాలు చదువుతూంటే మాస్టారు జీవితం ఎంతగా ప్రజలకు అంకితమై సార్ధకంగా సాగిపోయిందో బోధ పడుతుంది. కొందరికి ఎంఎల్‌సి పదవి ఒక భూషణం, విఠపు గారికి కర్తవ్య నిర్వహణకు సాధనం.

అధ్యాపకుల ప్రతినిధిగా ఎంపికైనా సమాజంలోని అన్ని వర్గాల సమస్యలను కౌన్సిల్.లో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. యానాదులు, చెంచులు వంటి నోరులేని ఆదివాసీల సమస్యలనుంచి సమాజంలో ప్రాతినిధ్యం లేని, నోరు లేని ప్రతిఒక్కరి సమస్యను ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.

విఠపు బాలసుబ్రహ్మణ్యం గారిది నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం, మామండూరు గ్రామం. ఆయన చిత్తూరు జిల్లా శ్రీ వ్యాసాశ్రమం పాఠశాలలో చదివి, నెల్లూరు జిల్లా విద్యానగర్, కడపజిల్లా శ్రీ వేంకటేశ్వర విద్యాలయం నుంచి ఎం.ఏ., రాష్ట్ర భాషా ప్రవీణ డిగ్రీలు పొంది, మూడున్నర దశాబ్దాలపాటు తెలుగు అధ్యాపకులుగా చేశారు.

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జనవిజ్ఞాన వేదికల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహించారు. అక్షరాస్యతా, సారా వ్యతిరేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని, వాటికసరమైన పాఠ్య గ్రంథాలు, శిక్షణా సామగ్రిని రూపొందించడంలో కీలక పాత్ర వహించారు. ''చదువు –వెలుగు'', 'చదువు' పత్రికల సంపాదకులుగా వ్యవహరించారు. విద్యా, సాంస్కృతిక సామాజికాంశాలపై పలు గ్రంథాలు రచించారు, పత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు. గత 47ఏళ్ళుగా వామపక్ష ఉద్యమాల్లో క్రియాశీలంగా పాల్గొంటున్నారు.

2007లో శాసనమండలి పునరుద్ధరించబడిన తర్వాత పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎన్నికై 2011–2017నడుమ మొత్తం మూడు పర్యాయాలు ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి వరుసగా ఎన్నికై 16 సంవత్సరాలు శాసనమండలి సభ్యులుగా పిడిఎఫ్ ఫ్రంట్ నాయకులుగా, ప్రొటెం స్పీకర్.గా, ప్రొటెం ఛైర్మన్ గా పలు బాధ్యతలు విజయవంతంగా నిర్వహించిన అలుపెరుగని ప్రజా సేవకులు, ప్రజా ప్రతినిధులు విఠపు బాలసుబ్రహ్మణ్యం.

శాసనమండలి సభ్యులుగా ఆయన నిబద్ధత, ప్రజలపట్ల ప్రేమ ఈ పుస్తకంలోని ప్రతి వాక్యంలో తెలుస్తోంది. ప్రజా ప్రతినిధులు కొందరైనా విఠపు బాటలో పయనించి ఆదర్శప్రాయంగా నిలవాలని అభిలాష. సామాజిక సృహకలిగిన ఉపాధ్యాయులు, మేధావులు పఠనాశక్తిగల వారందరూ చదవ వలసిన పుస్తకం.

---

(13వ పేజీ తరువాయి)


## ఆసర్ రిపోర్టు

సమకూర్చకపోవడం వంటివన్నీ విద్యా ప్రమాణాలు దిగజారి పోవటానికి దారి తీస్తున్నాయి. మనిషి భాగస్వామ్యాన్ని, ఆలోచనలను శూన్యపరిచే 'ఏమీ చేయకపోయినా పర్లేదు' అన్న హీన సంస్కృతి ఇటీవల ప్రబలుతోంది. అన్నిటికీ స్మార్ట్‌ఫోన్ల వంటి సాంకేతిక ఉపకరణాల మీదనే ఆధారపడడం పెరుగుతోంది. కంప్యూటరు, టాబ్‌లు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం గణనీయంగా పెరిగిందని వాటిలోనే సినిమాలు చూడడం, గేమ్స్ ఆడడం అంతటా అలముకొందని ఈసారి ప్రథమ్ సర్వే ప్రత్యేకంగా పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్‌లో అవసరానికి మించిన సాంకేతికను విద్యా రంగంలోకి తీసుకువచ్చింది నేటి ప్రభుత్వం. యునెస్కో విద్యా రంగంలో 31%నికిమించి సాంకేతికత ఉండకూడదని, ఏ సాంకేతిక పరిజ్ఞానమూ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదని చెప్పినప్పటికీ, ఉపాధ్యాయ పోస్టులను గత 5 ఏండ్లలో భర్తీచేయకుండా, తరగతి గదిలో సాంకేతిక పేరుతో అన్ని తరగతు లను డిజిటల్ క్లాసులుగా మార్చేస్తున్నారు.ఎన్ని ఆడంబరాలున్నా ఉపాధ్యాయునికి సాటిరావు. బోధన సమర్థవంతంగా జరిగినపుడు విద్యాప్రమాణాలు నాణ్యతతో ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేయాలి. నవ, యువ తరాల్లో తార్కికశక్తిని కొడిగట్టేలా మోహరిస్తున్న మత, మార్కెట్ మాయా జాలాలకు అడ్డుకట్ట వేయాలి. 'తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపొందించబడుతుంది' అన్న ఉత్తమ మాటకు ఉక్కు సంకల్పంతో కూడిన ఆచరణను జోడించాలి. అలా జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం తల్లిదండ్రుల, మేధావుల, విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ సంఘాల, ప్రగతిశీల సంఘాల బాధ్యత. ☐

లెనిన్ శత వర్ధంతి సందర్భంగా...

# లెనిన్ సిద్ధాంతం అనుసరణీయం




ఒక విప్లవకర పార్టీకి ఉండాల్సిన మార్క్సిస్టు సిద్ధాంతం, ఆచరణను ముందుకు తీసుకుపోవటంలో లెనిన్ చేసిన కృషి చాలా ప్రాముఖ్యత కలిగి వున్నది. రష్యా విప్లవ కాలంలో లెనిన్ తన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా కష్ట పడ్డాడు. కేంద్రీకృత ప్రజా స్వామ్యం పునాదు లపై కమ్యూనిస్టు పార్టీని నిర్మిం చటంలో లెనిన్‌ది ప్రత్యేక స్థానం. లెనిన్ దృష్టిలో పార్టీ నిర్మాణం విప్లవ సిద్ధాంతంలో అంతర్భాగం. 'ఏమి చేయాలి?' అనే చిన్న పుస్తకంలో "విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవం ఉండదు" అని నొక్కిచెప్పాడు. 1902లో ప్రచురితమైన ఈ పుస్తకంలో సరైన పార్టీ మాత్రమే విప్లవ సిద్ధాంతాన్ని విప్లవోద్యమంగా మలచగలదని విశదీకరించి చెప్పాడు. లెనిన్ ప్రకారం "అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మిక వర్గానికి పార్టీ తప్ప మరొక ఆయుధం లేదు. "విప్లవ పార్టీకి అనుగుణమైన పార్టీ నిర్మాణం రూపొందించి, సుస్థిర పరచటానికి 1900-1906 మధ్య కాలంలో లెనిన్ రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీలో అంతర్గత పోరాటం సాగించాడు. ఆ కాలంలో, జర్మనీ సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీగా అభివృద్ధి అయి, యూరోపులోని కార్మిక వర్గ పార్టీలకు ఒక నమూనాగా వుండింది.

**వర్గ చైతన్యం**

రష్యా కార్మికవర్గ ఉద్యమంలోని ఆర్థికవాదులపై లెనిన్ తన మొదటి పోరాటాన్ని ఎక్కుపెట్టాడు. పార్టీ నిర్వహణకు ఆర్థిక పోరాటం, ట్రేడ్ యూనియన్ ఉద్యమం సరిపోతుందనేది ఆర్థికవాదుల వాదన. సద్యోజనితంగా (స్పాంటేనియస్) ఉద్భవించే కార్మిక పోరాటాలపై ఆర్థికవాదం ఆధారపడటాన్ని వ్యతిరేకిస్తూ లెనిన్ పోరాడాడు. దోపిడీ, పని పరిస్థితులకు ప్రాథమిక ప్రతిచర్యగా ఆర్థిక పోరాటాలు (ట్రేడ్ యూనియన్ పోరాటాలు) జరుగుతాయి. ఇటువంటి సద్యోజనిత పోరాటాలు ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తాయి. ప్రపంచంలోని అన్ని దేశాల చరిత్రను పరికిస్తే కనపడేది కార్మిక వర్గం కేవలం తన సొంత కృషి ద్వారా అభివృద్ధి చేయగలిగింది ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే" అని లెనిన్ రాశాడు. "పిండ దశలో" వుండే చైతన్యం ఇది. లెనిన్ ఇంకా ఈ విధంగా చెప్పాడు. వకారులతో నిండిన శక్తియుతమైన సంస్థ పోరాటాలకు నాయకత్వం వహించకపోతే సద్యోజనితంగా ఉద్భవించే కార్మికవర్గ పోరాటాలు అసలైన "వర్గపోరాటాలు"గా మారవు. చైతన్యానికి సంబంధించిన అంశంపై వాదిస్తూ లెనిన్, సోషలిస్టు చైతన్యం లేక వర్గచైతన్యం అనేది "బయట నుంచి" చొప్పించబడుతుందనే మరొక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిన "ప్రతి వర్గ పోరాటం ఒక రాజకీయ పోరాటమే" అన్నదానిని లెనిన్ నొక్కి చెప్పాడు. మార్క్సిజం పునాదిగా వున్న పార్టీయే కార్మిక శ్రేణులలో వర్గచైతన్యం కలిగించగలిగిన "బయట నుండే" సంస్థ.

**నాయకత్వ పాత్ర**

లెనిన్ ఆలోచనలో, సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీ కనుక కార్మికుల చైతన్య స్థాయి, నిబద్ధతకు సంబంధం లేకుండా అందరినీ చేర్చుకునే పార్టీగా వుండకూడదు. కార్మికవర్గంలో ముందుండి నడిపే పార్టీ దళాన్ని 'అగ్రగామి' దళంగా లెనిన్ పేర్కొన్నాడు. ఎక్కువ చైతన్య స్థాయి, మిలిటెంట్ కార్మికులను పార్టీ సభ్యులుగా చేర్చుకోవాలని ఇది సూచిస్తున్నది. వీరు కార్మికులలోనూ, ప్రజల్లోనూ పార్టీ సంఘాల ద్వారా పని చేయాలి. వృత్తి విప్లవకారుల సంఘంగా పార్టీ ఉండాలి అని లెనిన్ అన్నాడు. విప్లవ కార్యక్రమాలు వృత్తిగా స్వీకరించిన ఉత్తమోత్తములతో కూడిన విప్లవకారుల సంస్థగా పార్టీ ఉంటుంది. కార్మిక వర్గంలో ముందుండి నడిచే దళంతో కూడినదే పార్టీ అని అగ్రగామి అనే భావనకున్న అర్థం. "అత్యంత అభివృద్ధికర సిద్ధాంతం కలిగివున్న పార్టీ మాత్రమే పోరాడే అగ్రగామి పాత్రను నెరవేర్చగలదు" అని లెనిన్ స్పష్టం చేశాడు.

**కేంద్రీకృత ప్రజాస్వామ్యం**

లెనినిస్టు పార్టీ సిద్ధాంత సారం కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఒక విప్లవ పార్టీ పని చేసే నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా కేంద్రీకృతం, ప్రజాస్వామ్యం కలగలుపుతో ఏర్పడిన చట్రం ఇది. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అనేది కేవలం నిర్మాణ అంశం మాత్రమే కాదు, కమ్యూనిస్ట్ పార్టీకి అది పునాది అంశం. పెట్టుబడిదారీ విధానంలో పని చేద్దామనుకునే వారికి విప్లవకర పార్టీ నిర్మాణ పద్ధతుల అవసరం ఉండదు. ఆ కారణంగా వారికి కేంద్రీకృత ప్రజాస్వామ్యమంటే గిట్టదు.

విప్లవోద్యమాన్ని రూపొందించి, అభివృద్ధి చేసే పార్టీని నిర్మించాలనేది లెనిన్ ఊహ. అందుకోసం కార్మిక వర్గంలో అభివృద్ధి చెందిన తరగతులను పార్టీలోకి చేర్చుకుని, వారిలో రాజకీయ చైతన్యం కలిగించి, అగ్రగామిగా ఉపయోగ పెట్టుకునే ప్రాముఖ్యత గురించి లెనిన్ మరీమరీ చెప్పాడు. అటువంటి పార్టీ వర్గ పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారా ఉక్కులాగా తయారై, అన్ని పరిస్థితులలోనూ, అంటే చట్టబద్ధ, పాక్షిక చట్టబద్ధ, చట్టవిరుద్ధ పరిస్థితులలో పనిచేయగలగాలి. వర్గ రాజకీయాల ఆపత్కాల పరిస్థితులలో పోరాట రూపాలను మార్చగల సామర్థ్యం పార్టీకి వుండాలి. మార్క్సిజం, వర్గ పోరాటాలు పునాదిగా వున్న పార్టీకి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం చక్కగా సరిపోతుంది. కేంద్రీకృత ప్రజాస్వామ్యం సమిష్టిగా నిర్ణయాలు చేయటాన్ని, సమిష్టిగా కార్యక్రమాలు చేయటాన్ని ప్రోత్సహిస్తుంది. అది స్వతంత్ర ఆలోచనను, పోరాటంలో ఐక్యతను అనుమతిస్తుంది.

**20వ శతాబ్దంలో వచ్చిన విప్లవాల చారిత్రక అనుభవం లెనిన్ యొక్క పార్టీ సిద్ధాంతం, కేంద్రీకృత ప్రజాస్వామ్య ఆచరణ సరైనవని, అనుసరణీయమైనవని రుజువు చేస్తున్నాయి.**

# జనవరి-3న ఆర్థిక బకాయిలు సాధనకై జిల్లా స్థాయి ధర్నాలు

**శ్రీకాకుళం**

ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆర్థిక సంబంధమైన బకాయిల విడుదల చేయకపోతే ఉధృత ఉద్యమం తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ అన్నారు. ఆర్థిక బకాయిల విడుదల కోరుతూ కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు 12 గంటల ధర్నా కార్యక్రమాన్ని జనవరి 3వ తేదీన చేపట్టారు. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన జీతం, మెరుగైన పిఆర్‌సి, సకాలంలో డిఎలు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరిత వాతావరణం ఉంటుందని 2019 ఎన్నికల్లో చెప్పారని గుర్తుచేశారు. అందుకు భిన్నంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. మెరుగైన పిఆర్‌సి, సకాలంలో డిఎలు ఇవ్వకపోగా కనీసం ఒకటో తేదీన జీతం కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై శత్రుపూరిత వైఖరి అవలంభిస్తున్నారని చెప్పారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.రవీంద్ర మాట్లాడుతూ గతేడాది ఆగస్టు 24న నిర్వహించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హామీ ఇచ్చినా ఇంతవరకూ చెల్లించలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సంబంధమైన బకాయిలను విడుదల చేయడంతో పాటు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ధర్నాకు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం సంఘీభావం తెలిపారు. ధర్నాలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి, కోశాధికారి డి.రవికుమార్, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, చిట్టిబాబు, ఎం.వాగ్దేవి, గొంటి గిరిధర్, ఎన్‌జిఒ నాయకులు బడగల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం**

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం యుటిఎఫ్ రాష్ట్ర శాఖ మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పట్టణంలో జనవరి 3న భారీ ర్యాలీ చేపట్టి, 12 గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ సుమారు రూ.18 వేల కోట్లు బకాయిలున్నాయని, ఉపాధ్యాయుల పిల్లల పెళ్లిళ్లు, చదువులు, ఇతర అవసరాల కోసం దాచుకున్న డబ్బును ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, ఈ సొమ్మును ఇతర అవసరాలకు మరల్చడానికి ప్రభుత్వానికి హక్కు ఎక్కడదని ప్రశ్నించారు. జెఎసి చైర్మన్ జి.కిశోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ ఈనెల 9,10 తేదీల్లో 36 గంటల ధర్నా విజయవాడలో జరుగుతుందని, ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మధు, జిల్లా సహాధ్యక్షులు వి.జ్యోతి, జిల్లా కోశాధికారి కె.మురళి, జిల్లా కార్యదర్శులు ఎస్.శ్రీను, బి.కూర్మారావు, ఎం.పైడిరాజు, ఎం.శంకర రావు, కె.జానకీరావు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాకినాడ**

యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని కాకినాడ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద యుటియఫ్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నాగేశ్వరరావు అధ్యక్షతన 12 గంటల ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఈ ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించలేని పరిస్థితికి దిగజారిపోయింది అని, 17 వ తేదీ కి కూడా జీతం వస్తుందో లేదో అనే పరిస్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు లోన్ లు పెనాల్టీలు కడుతూ బాధ పడుతున్నారని తెలిపారు. పిఆర్‌సి, డిఎ అరియర్లు 12000 కోట్లు, పిఎఫ్ , ఏపిజిఎల్ఐ బకాయిలు 1500 కోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు 4500 కోట్లు మొత్తంగా 18000 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి బకాయిలు చెల్లించాలని లేకపోతే దశలవారీగా జిల్లా,రాష్ట్ర స్థాయిలో జనవరి నెలలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి టి అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి రవి చక్రవర్తి, అసోసియేట్ అధ్యక్షులు వి వి రమణ, బి నాగమణి, గౌరవ అధ్యక్షులు ఎం.వి.సాయిరాం, కోశాధికారి పి వి ఎన్ గణేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ ప్రసాదరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సీ హెచ్ సూరిబాబు, షేక్ రహిమాన్ బీ, టి సీతారామయ్య, ఎస్ వీరబాబు, ఎన్.గోవిందరాజులు, డి కనకదుర్గ దేవి, కె పెద్దిరాజు,టి సత్తిబాబు, పి వి సత్యనారాయణ, ఆర్ జయప్రకాష్, బి నూకరాజు, జి నాగరాజు, కె సురేష్ కుమార్, కుటుంబ సంక్షేమ పథకం బాధ్యులు ఏ సీతారామరాజు తదితరులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

తమకు రావలసిన డిఏలు, అరియర్ల తక్షణం చెల్లించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కె.ఎస్.ఎస్. ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు, పిఆర్‌సి, డిఎలు, పిఎఫ్, ఏపీజీఎల్ఐ తదితర ఆర్థిక బకాయిల సాధనకై యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 12 గంటల ఆందోళన కార్యక్రమం జరిగింది.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి జయకర్ అధ్యక్షతన రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఒకటో తారీఖున జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తూ ఉపాధ్యాయులపై ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యలకు పూనుకొంటుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వేసిన 12వ పిఆర్‌సి కమిషన్ కంటి తుడుపు చర్యగా కనిపిస్తోందని, కమిషన్ నియమించిందే తప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సి కార్యక్రమాలు మొదలు పెట్టాలన్నారు. ఎవరైతే సిపిఎస్ రద్దుచేసి, ఓ.పి.ఎస్. అమలు చేయడానికి సమ్మతిస్తారో వారికే బాహాటంగా తమ మద్దతు ఉంటుందని కె.ఎస్.ఎస్. అన్నారు. ముఖ్యమంత్రి తమ విధానాల వల్ల రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగిందని ప్రకటన చేస్తుండగా, తమ బకాయిలు అడుగుతుంటే... రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర చెప్పటం విడ్డూరంగా ఉందని ప్రసాద్ పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 9, 10 తేదీల్లో విజయవాడలో 36 గంటల భారీ నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

నేటి పరిపాలన నీరో చక్రవర్తి పాలనలా ఉందన్నారు. ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు అన్నారు. రాజమండ్రిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధ్యాయుల ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంగన్వాడీలు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు రావలసిన బకాయిల గురించి రోడ్డెక్కి పోరాటాలు చేస్తుంటే ముఖ్యమంత్రి 'ఆడుదాం ఆంధ్ర' అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలోకి తొక్కారని అందుకే వేతన జీవులంతా 'పోరాడుదాం ఆంధ్ర' అంటూ పోరుబాట పట్టారని ఐ.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

అధ్యక్షులు జయకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అసంబద్ధత విధానాలతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కుంటుపడుతున్నా యన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించు కోవడానికి ముందుకు రావాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ షరీఫ్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి అయిన తర్వాత మాటతప్పి, మడమతిప్పి సిపిఎస్ కంటే దారుణమైన జిపిఎస్ అమల్లోకి తీసుకొచ్చి ఉపాధ్యాయులకు తీరని నష్టాన్ని చేకూర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, శ్రామిక వర్గాల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం అణగతొక్కుతోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 18,094 కోట్లు రావలసిన బకాయిలు ఉన్నాయన్నారు. యూటీఎఫ్ జిల్లా మహిళా అసోసియేట్ విజయ్ గౌరీ, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇవి వి ఎస్ ఆర్ ప్రసాద్, కాకినాడ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు నగేష్ బాబు, తూర్పుగోదావరి జిల్లా యూటిఎఫ్ సంఘం గౌరవ అధ్యక్షులు శంకరుడు తదితరులు ప్రసంగించారు. జిల్లా కార్యదర్శులు శ్రీమణి, కే రమేష్ బాబు, పి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు**

యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏలూరు జిల్లాలో జనవరి 3న నిరసన కార్యక్రమం విజయవంతమయింది. ఏలూరు యుటిఎఫ్ కార్యాలయం నుండి ఏలూరు కెనాల్ రోడ్డు మీదుగా వసంత మహల్ రోడ్డు వరకూ భారీ ర్యాలీ జరిగింది. నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని మౌన దీక్షను, మోకాళ్ళ మీద నిలబడి విన్నూత్న నిరసన,కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ, ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్ ప్రభుత్వం పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుభాషిని, జిల్లా కోశాధికారి రంగమోహన్ జిల్లా ఆడిట్ కన్వీనర్ తేర ప్రసాద్ ఏలూరు పరిసర మండలాల నాయకత్వం,యుటిఎఫ్ కార్యకర్తలుపెద్ద ఎత్తున టీచర్లు పాల్గొన్నారు.

**గుంటూరు**

బకాయిల చెల్లింపుపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, జూన్ 3న 12 గంటల ధర్నా చేపట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు ఆర్థిక పరిస్థితి బాగుందని ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో ప్రకటన చేశారని, కానీ ఆర్థిక శాఖ అధికారులు మాత్రం పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని చెబుతున్నారని అన్నారు. ఏది వాస్తవమో తెలియజేస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని, ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, లేదంటే ఈనెల 9, 10 తేదీల్లో విజయవాడలో 36 గంటల ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. గుంటూరు ధర్నాలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్ కుసుమ కుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ఐక్యఉ పాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏ.ఎల్.శివపార్వతి, కోశాధికారి ఎండి.గయాసుద్దౌలా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : 24 సం॥ల స్కేలు తీసుకున్న వారికి సంవత్సరం తర్వాత మాత్రమే ఇంక్రిమెంట్ మంజూరు చేస్తారు? లేక నార్మల్ ఇంక్రిమెంట్ తేదీ కొనసాగుతుందా?

**- శ్రీనివాస్,** విజయవాడ

**జవాబు** : 2022 వేతన స్కేల్ ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.1 ఆర్థిక; తేదీ.17.01. 2022లో గతంలో ఇచ్చిన వివరణలు కొనసాగుతా యని ఇచ్చారు కాబట్టి 24 సం॥ల స్కేలు ఎఫ్ఆర్ 22ఎ(1) ప్రకారం మంజూరు చేసి ఎఫ్ఆర్ 31(2) ప్రకారం నార్మల్ ఇంక్రిమెంట్ తేదీ నాడు వేతన పున:స్థిరీకరణ జరుగుతుంది. అంటే నార్మల్ ఇంక్రి మెంట్ తేదీ కొనసాగుతుంది.

**ప్రశ్న** : ఫిబ్రవరి నెల జీతాల బిల్లుతో తప్పనిసరిగా ఫారం 16 సమజసమేనా?

**- కె.నందీశ్వరరావు,** నెల్లూరు

**జవాబు** : అవసరం లేదు. ఫారం 16 యజమాని ఉద్యోగికి ఇచ్చే ఫారం అది నాల్గవ క్వార్టర్ పూర్తి అయిన తర్వాత ఇస్తారు. అందువలన ఫిబ్రవరి నెలలో వచ్చే అవకాశం ఉండదు.

**ప్రశ్న** : ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్స్‌లో జమచేసి, నగదుగా మార్చుకోవటం వలన వచ్చిన లాభానికి తప్పనిసరిగా పన్ను చెల్లించాలా? లేక ఏదైనా మినహాయింపు వుందా?

**- పి.జనార్ధన్ నాయుడు,** చిత్తూరు

**జవాబు** : క్యాపిటల్ గెయిన్స్ ద్వారా వచ్చిన మొత్తం కొన్ని షరతులకు లోబడి ఆదాపుపన్ను సెక్షన్ 54 ఎఫ్ క్రింద మినహాయింపు పొందవచ్చు. ఈ ఆదాయం ద్వారా సంవత్సరం క్రితం లేదా రెండు సం॥ల లోపు ఏదైనా ఆస్థి కొనుగోలు చేయవలసి వుంటుంది. ఆ వ్యక్తి పేరు మీదా రెండు ఇళ్ళు వుంటే వర్తించదు. మొత్తాన్ని క్యాపిటల్ గెయిన్ అకౌంట్‌లో జమచేసి దాని ద్వారా ఆస్థి కొనగోలు చేయవలసి వుంటుంది. కొన్న ఆస్థి 3 సం॥లోపు అమ్మరాదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయు తన ఇల్లు అమ్మి మరొక ఇల్లు కొనుగొలు చేసారు. అతను ఇల్లు అమ్మగా వచ్చిన మొత్తానికి పన్ను చెల్లించాలా?

**- కె.నిర్మలజ్యోతి,** శ్రీకాకుళం

**జవాబు** : పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ఆదాయపు పన్ను సెక్షన్ 54 క్రింద మినహాయింపు కొన్ని షరతులకు లోబడి వర్తిస్తుంది. వీటిలో కొన్ని షరతులుపై ప్రశ్నలో తెలియజేయడమైనది. మరికొన్ని షరతులు కూడా పాటించవలసి వుంటుంది. వీటికొరకు ఆదాయపు పన్ను శాఖ నిబంధనలలో తెలుసుకోవచ్చు.

**ప్రశ్న** : అంగవైకల్యం గల ఉపాధ్యాయుడు ఆదాయపుపన్ను ఎంతవరకు మినహాయింపు పొందవచ్చు.

**- ఎస్.స్వామిదాసు,** విజయనగరం

**జవాబు** : సెక్షన్ 80యు ప్రకారం 40% అంగవైకల్యం కలవారు 75000వరకు 80% అంగవైకల్యం కలవారు 1,25,000 వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు.

**ప్రశ్న** : కొత్త రెజ్యూమ్‌లో ఈ సంవత్సరం ఫామ్ 16 సమర్పించిన ఉపాధ్యాయుడు వచ్చే సంవత్సరం తమ రెజ్యూమ్ ను పాత రెజ్యూమ్ లో సమర్పించవచ్చా?

**జవాబు** : సమర్పించవచ్చు. ఉద్యోగులు పాత, కొత్త విధానా లలో దేనినైనా ఎంపిక చేసుకోవచ్చు. అదేవిధంగా గత సంవత్సరం తో సంబంధం లేకుండా ప్రస్తుత సంవత్సరం లాభదాయకమైన విధానాన్ని ఎంచు కోవచ్చు.



## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

**పల్నాడు**

యుటియఫ్ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన నర్సరావుపేటలో 12 గంటల ధర్నా జరిగింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ధర్నా శిబిరాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరండర్ లీవ్, డిఏ బకాయిలను చెల్లించకపోవడం శోచనీయమని, ఈ పెండింగ్ బకాయిల కొరకు ప్రభుత్వం తన బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించవలసిన అవసరం లేదని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నా కార్యక్రమానికి కూడా ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 9,10 తేదీలలో రాష్ట్ర స్థాయిలో 36 గంటల ధర్నాకు పిలుపువ్వడం జరిగిందని, తక్షణం స్పందించి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

యుటియఫ్ పల్నాడు జిల్లా ప్రధానకార్యదర్శి ధర్నా విజయసారధి శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం పెట్టుకున్న పిఏఫ్ లోన్లు, సరండర్ లీవ్ వంటి బకాయిలు మరియు ఏపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్‌లు చెల్లించకపోగా అదేమని అధికారులను అడిగితే ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నదని అంటున్నారని, మరొక పక్క సాక్షాత్తు ముఖ్య మంత్రి మా ప్రభుత్వ కాలంలో ఆర్థిక పరిస్థితి మెరుగైందని చెబుతున్నారని, మరి ఎవరి మాటలు విశ్వసించాలో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు.

ఈ ధర్నా శిబిరానికి మద్ధతు తెలిపిన వారిలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాల్‌రావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.హనుమంతరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, కె.వి.పి.ఎస్. జిల్లా ప్రధానకార్యదర్శి పి.రవిబావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమంతరావు, రైతుకూలీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.లక్ష్మీశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, కోశాధికారి జె. వాల్యానాయక్, జిల్లా కార్యదర్శులు ఎం.రవిబాబు, ఆర్.అజయ్ కుమార్, వి.నాగేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాసరావు, ఆయోషా సుల్తానా, అరుణకుమారి, మల్లికా భేగం, తిరుపతిస్వామి, జమాల్, చంద్రశేఖర్, ఎం.పోలయ్య, ఖాసీంపీరా, వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

**తిరుపతి**

తిరుపతి మున్సిపల్ కార్యాలయం వద్ద జనవరి 3న 12 గంటల ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ఎలాంటి బకాయిలను చెల్లించలేదని, ఆ రకంగా మొత్తం 18 వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఇప్పటికైనా స్పందించి వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండుచేశారు.

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ ముత్యాల రెడ్డి మాట్లాడుతూ 11వ పిఆర్సికి సంబంధించి 7200 కోట్ల బకాయిలు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సి ఉందని, అదే విధంగా ఏడు విడతల డిఏలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ అవసరాలకు దాచుకున్న డబ్బులు కూడా పొందలేని పరిస్థితి సృష్టించారని, ఇప్పటికైనా స్పందించి తక్షణం బకాయిలను చెల్లించాలని కోరారు. ధర్నాలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సూర్య ప్రకాష్, కందల శ్రీదేవి, కోశాధికారి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు ఎన్ శేఖర్, హరిబాబు, మస్తానయ్య, దండు రామ చంద్రయ్య, సుధీర్, బండి మధుసూదన్ రెడ్డి, సురేష్, కుమారస్వామి, పద్మజ, మోహన్ బాబు, వెంకటకష్ణ, ఓ విజయకుమార్ పాల్గొన్నారు.

**కడప**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కడప కలెక్టరేట్ ఎదుట యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్ అధ్యక్షతన జనవరి 3న ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మోసం చేశారని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఆర్సీ, డిఎ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోగా ఉద్యోగ, ఉపాధ్యా యులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ సొమ్మును సైతం కాజేసి ప్రభుత్వ అవసరాలకు మళ్లించారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎ.రామ్మోహన్, ప్రముఖ కవి చెన్నకేశవులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్ర ప్రసాద్ ధర్నాకు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలెం మహేష్, గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు డి.వి.రవీంద్రుడు, సి.శ్రీనివాసులు, కె.చెన్నయ్య, సి.వి.రమణ, కె.మురళీకృష్ణ, ఎల్.చంద్ర ఓబుళ్‌రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, కో కన్వీనర్స్ కె.గంగయ్య, ఎల్.కరీముల్లా, బి.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.



## జనవరి 9

# ఆర్థిక బకాయిల సాధనకై రాష్ట్ర స్థాయి పోరుబాట

పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరుతూ జనవరి 9,10 తేదీలలో రాష్ట్ర కేంద్రం విజయవాడలో 36 గంటల దీక్షలకు యుటియఫ్ పిలుపునిచ్చింది.

విజయవాడలో నిరసన తెలపడానికి వస్తున్న ఉపాధ్యాయులను అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ అడ్డుకుంది. శాంతియుతంగా దీక్షలు చేస్తామన్నా ససేమిరా అంది. న్యాయమైన ఈ డిమాండ్‌ను పరిష్కరించాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా విజయవాడకు రాకుండా ఉపాధ్యాయులను అడ్డుకోవడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం వ్యవహరించింది.

రాష్ట్ర వ్యాప్తంగా 1,500 మంది ఉపాధ్యాయులను అరెస్ట్ చేయడంతోపాటు గవర్నర్‌పేటలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలోకి చొరబడి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, నాయకులు యం.హనుమంతరావులను అరెస్ట్ చేశారు. నిర్బంధాన్ని ఛేదించి విజయవాడకు చేరుకున్న ఉపాధ్యాయులను బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అయినా, లెనిన్ సెంటర్ నుండి ఉపాధ్యాయులు ర్యాలీ ప్రారంభించారు.

అక్కడి నుండి జింఖానా మైదానం వైపు వెడుతున్న ప్రదర్శనను మధ్యలో అడ్డుకుని వందలాదిమందిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర నాయకులు పి లక్ష్మీరాజాను కడపలోనే అరెస్ట్ చేయగా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె సురేష్‌కుమార్, కోశాధికారి పి గోపి మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌పి మనోహర్ కుమార్, ఎస్ మురళీమోహన్, వి కోటేశ్వరప్ప, ఎస్ఎస్ నాయుడు, బి సుభాషిణి, కె.ఎ.ఉమామహేశ్వరరావు, ఎన్.నవకోటేశ్వరరావు తదితరులను లెనిన్ సెంటర్‌లో అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన ఉపాధ్యాయులను విజయవాడలోని పోలీసులు పలు ఫంక్షన్‌హాల్స్‌లో ఉంచారు. శాంతియుత పద్ధతిలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులపై పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని పలువురు ఖండించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులను శతృవులుగా పరిగణిస్తోం దన్నారు. తమకు న్యాయంగా రావాల్సిన బకాయిలను అడిగితే అక్రమంగా నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్ట్‌లు చేయడమేమిటని ప్రశ్నించారు. 2023 సెప్టెంబర్ నాటికి బకాయిలను చెల్లిస్తామని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధ్యతారా హిత్యమని అన్నారు. తక్షణం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించ కుండా ప్రభుత్వం ఇలాగే అప్రజాస్వామిక చర్యలకు దిగితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తక్షణం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి రూ.18వేల కోట్ల బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** "ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలప్తర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.
ఇ-మెయిల్ :ikyopadhyaya1975@gmail.comకి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# ఆర్థిక బకాయిల సాధనకై భోగి మంటలతో నిరసనలు

**శ్రీకాకుళం**

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం నగరంలోని భోగి మంటల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామ్య వైఖరి నశించాలని డిమాండ్ చేస్తూ... నిరంకుశ వైఖరి ప్రతులను ఆదివారం వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కిషోర్కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు హామీలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. ప్రతి పోరాటంపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బంది పెడుతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న రూ. 18 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పిఆర్సి విధి విధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న డిఎలను మంజూరు చేయాలన్నారు. మెగా డిఎస్సికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజాస్వామ్యతంగా పోరాటం చేస్తుంటే ఉపాధ్యాయులపై నిర్బంధాలు, అక్రమంగా కేసులు పెడుతూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఇది సరికాదని అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నాజీరావు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటరావు, కె.సురేష్ కుమార్, జి.విశ్వనాథం, వరప్రసాదరావు, సంపత్కుమార్, రమణమూర్తి, హరనాథ్ పాల్గొన్నారు.

**టెక్కలి:** ఉపాధ్యాయులకు బకాయి పడిన ఆర్థిక వేతనాల మంజూరు కోరుతూ తల పెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని అణిచివేయాలన్నా దురుద్దేశంతో జారీ చేసిన జిఒ ప్రతులను యుటిఎఫ్ నాయకులు ఆదివారం భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

**శ్రీకాకుళం :** పేస్లిప్ల ప్రతులను దహనం చేస్తున్న నాయకులు అవలంబించడం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ దహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కురమాన దాలయ్య, పాలవలస ధర్మారావు, తమ్మినేని వైకుంఠరావు, రోనంకి విజయ్కుమార్ పాల్గొన్నారు.

**సోంపేట:** మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. భోగి పండగ నేపథ్యంలో యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వ వ్యతిరేక పేస్లిప్ పేపర్ క్లిప్పింగ్ కాపీలను భోగి మంటల్లో దహనం చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఎస్. కూర్మారావు, జి.దొరబాబు, లోకనాథం, నాగేశ్వరరావు, కాళిదాసు, గోపి, రవికుమార్, ఈశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

**అనకాపల్లి**

**నర్సీపట్నం టౌన్:** నర్సీపట్నం డివిజన్ యుటిఎఫ్ నాయకులు ఆదివారం పట్టణంలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా భోగి మంటల్లో జిఒ ప్రతులను దగ్ధం చేశారు. విశాఖ జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, బకాయిలు అడిగినందుకు తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయులపైనే అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. జిల్లా కార్యదర్శి కళింగ సతీష్ మాట్లాడుతూ, బకాయిలు పూర్తిగా చెల్లించేవరకు యుటిఎఫ్ పోరాటం ఆగదన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సహా అధ్యక్షులు పి.గాయత్రి, ఉపాధ్యాయ నాయకులు గడ్డి నాయుడు, చిట్టియ్య, జల్లూరు ప్రసాద్, లోవరాజు, సాంబమూర్తి, గంట్యాడ అప్పలరాజు పాల్గొన్నారు.

**పార్వతీపురం**

**సీతంపేట :** ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కరావు, జిల్లా కార్యదర్శి కుండంగి కృష్ణారావు, జిల్లా కౌన్సిలర్ పాలక కృష్ణారావు, మండల సహా అధ్యక్షులు కొండ గౌరి సింహాచలం, బిడ్డిక రామకృష్ణ, మీనక బాబురావు, ఆరిక సింహాచలం తదితర ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సీతంపేటలో భోగి మంటల్లో హామీ ప్రతులను వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేసి ప్రతినెలా ఒకటో తేదీ నాటికి వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**వీరఘట్టం:** జిపిఎస్ జీవో నెంబర్ 117 ప్రతులను, పోలీసులు ఇస్తున్న నోటీసులను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అనేక రకాల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, లీవులు, ఎపిజిఎల్ఎస్ఐ, పిఆర్సి, డిఎ అలవెన్సులు వెంటనే విడుదల చేయాలని, 30 ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**కోనసీమ**

ఉద్యమాల పట్ల ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర యుటిఎఫ్ సంఘం పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో

ఆదివారం ప్రతులను దహనం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రతులను భోగిమంటల్లో వేశారు.

ఉద్యోగుల ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలని జిల్లా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి. సుబ్బారావు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని ప్రాంతాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ నిర్లక్ష్య ప్రజాస్వామ్య వైఖరిని ఖండిస్తూ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భోగి మంటలలో పత్రాల దహనం కార్యక్రమంలో భాగంగా అమలాపురం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన కార్యక్రమాలు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా పిఆర్సి, డిఎ, సరెండర్ లీవ్, ఎపి జిఎల్ఎస్ఐ, పిఎఫ్ బకాయిలు సుమారు రూ.18వేల 96 కోట్లు ప్రభుత్వం బాకీ పడిందన్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్ములను కూడా అవసరాలకు విడుదల చేయకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శిం చారు జిల్లా అధ్యక్షులు పి. వెంకటేశ్వరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పోరాట ఫలితంగా పిఎఫ్ లోన్లు జమ చేయటం జరిగిందని, మరి మిగిలిన బకాయిల మాటేమిటి,పిఆర్సీ పరిస్థితి ఏమింటని ప్రశ్నిం చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో జనవరి 19 డివిజన్ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, జనవరి 24 జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలను చేపడతాం అని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎప్ జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంటి వివిఎస్. సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు టి.దుర్గాప్రసాద్, పి.శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు ఎ.సురేష్ కుమార్, కాకిలేటి సురేష్, బియన్.వేంకటేశ్వరరావు, సిహెచ్.హరిబాబు, టి. బాలాజీ, ఈశ్వర రావు, బియన్. శివకుమార్, కె. సత్య, కె.రేణుకాప్రసాద్, షేక్ సత్తార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఏలూరు**

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, అప్రజాస్వామిక పద్ధతిని ఖండిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిఆర్రెడ్డి కళాశాల వద్ద భోగిమంటల్లో ప్రభుత్వ విధానాలను దహనం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి, రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిని మాట్లాడుతూ. ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల చెల్లింపులో ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఇప్పటికే యుటిఎఫ్ అనేక పోరాట కార్యక్రమాలు చేసిందన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం, పోరాట కార్యక్రమాల గురించి షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో తాలూకా, డివిజన్ కేంద్రాల్లో ఆరు గంటల ధర్నాలు నిర్వహించామని, జిల్లా కేంద్రాల్లో మూడో తేదీన పెద్ద ఎత్తున వందలాది మంది ఉపాధ్యాయులతో 12 గంటల ధర్నా నిర్వహించామని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్ర కేంద్రం విజయవాడలో 36 గంటల ధర్నాకు వేలాదిమంది ఉపాధ్యాయులు తరలి వెళ్లారని, ఆ ధర్నాకు అనుమతి ఇవ్వకుండా వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయులను నిర్బంధించారని, అరెస్టు చేశారని, అయినప్పటికీ రెండు వేల మంది ఉపాధ్యాయులు విజయవాడకు తరలి వెళ్లగా వారిని వివిధ పోలీస్ స్టేషన్లలో, కన్వెన్షన్ సెంటర్లలో అరెస్ట్ చేసి నిర్బంధించారని చెప్పారు. ఇందుకు నిరసనగా పోరాటాన్ని కొనసాగింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో భోగిమంటల్లో ప్రభుత్వ విధానాలను దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నంబూరి రాంబాబు, శివశంకరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు తేరా ప్రసాద్, పెదపాడు మండల ప్రధాన కార్యదర్శి ఎ.రవికుమార్, నగర శాఖ గౌరవ అధ్యక్షులు ఎం.చిట్టి బాబు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయులను శత్రువులుగా చూస్తూ... తమకు రావలసిన బకాయిలను సైతం ప్రభుత్వం వాడుకుని... బకాయిలు అడిగినందుకు తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయుల పైనే అక్రమ కేసులు పెడుతూ... మేము ఉద్యోగుల పక్షపాతం మోసపూరిత మాటలు చెబుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనవరి 14న భోగి మంటల్లో ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక న్యూస్ పేపర్ క్లిప్స్ ను దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస రావు సుందరయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, కే.భగీరథి, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఏ.గోపాల్ కృష్ణ, జిల్లా నాయకులు ఎం.రత్న కమలబాబు, విజయవాడ సెంట్రల్ సిటి ప్రధానకార్యదర్శి జీ.వెంకటేశ్వరరావు, రూరల్ మండలం అధ్యక్షులు యస్.ఆర్.హెచ్.దేవ్, జి.కొండూరు మండలం అధ్యక్షులు ఏ.భరత్, వీరుల పాడు అధ్యక్షులు యస్.స్.వి.గుప్త, కంచిక చర్ల నాయకులు యస్.చలపతి రావు, ఆఫీస్ మేనేజర్ టి.యస్. ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

**మంగళగిరి :** ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి, ఉద్యమ పోరాటాల నిర్బంధానికి వ్యతిరేకంగా మంగళగిరి ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో భోగిమంటలతో కార్యకర్తలు, ఉపాధ్యాయులు తమ ఆవేదనను, ఆందోళనను తెలియజేసారు. ఐ.ఆర్ 30% ప్రకటించాలని, ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని, సిపిఎస్, జిపిఎస్ను రద్దు చేసి ఓపిఎస్ ఇవ్వాలని, ఓట్ ఫర్ ఓపిఎస్ అని, జీవో 117 రద్దు చేయాలని నినాదాలు ఇస్తూ ప్రభుత్వ నిర్బంధాల పత్రికల ప్రతులను జనవరి 14న భోగి మంటల్లో వేసి నిరసన తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏ.యన్. కుసుమ కుమారి, జిల్లా కార్యదర్శులు యు రాజశేఖర్, టి ఆంజనేయులు, అడవి. శ్రీనివాసరావు, ప్రాంతీయ శాఖల నాయకులు భాస్కర్, ఐ.ఇందుమతి, పి పుష్పావతి, ఉపాధ్యాయులు రాంబాబు, జి.అచ్యుత రావు, రాధాకృష్ణ, మునియ్య, వీర కుమారి, వీరమ్మ, ప్రాంతీయ శాఖల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తిరుపతి**

యుటిఎఫ్ తిరుపతి జిల్లా వ్యాప్తంగా భోగిమంటల్లో ప్రభుత్వ వైఖరి దహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ 2019 లో ప్రభుత్వం వచ్చిన మొదలు ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిన దాఖలాలులేవు. ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ సొమ్ములు గానీ, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెట్టుకున్న సరెండర్ లీవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు సకాలంలో చెల్లించడం లేదన్నారు. ఈ తరుణంలో యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలను వెంటనే ఇమ్మని నిరసనగా ఈరోజు పండగ పూట వారి వారి ఇళ్లల్లో చేసుకోవలసిన భోగి పండుగ మంటల కార్యక్రమాన్ని ఇలా రోడ్డుపైకి వచ్చి తమ నిరసనలను తెలియజేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా యుటిఎఫ్ సహాధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా కార్యదర్శులు వెంకటకృష్ణ, మోహన్ బాబు, శ్రీనివాసులు, దాసరి మునెయ్య, నరేష్ కుమార్, హేమాంబరధర రావు, మునయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

**కడప**

ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ, నిర్బంధ తీరు నశించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు తెలిపారు.

భోగి పండుగను పురస్కరించుకుని జనవరి 14 కడప యుటిఎఫ్ భవన్ ఎదుట భోగిమంటల్లో ప్రభుత్వ నిరంకుశ వైఖరి దహనం పేరుతో ఉద్యోగులు ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలంటూ ఉపాధ్యాయుల నిర్బంధాలకు సంబంధించిన పత్రికలను భోగిమంటల్లో దహనం చేస్తూ నినాదాలు చేశారు. న్యాయబద్ధంగా తమకు రావలసిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా కాలయాపన చేస్తూ ఉపాధ్యాయులను వేధించడం మంచిది కాదని ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక విధానాలు నేటితో ఈ భోగిమంటల్లో నశించాలని సంక్రాంతి పండుగకు పురస్కరించుకునైనా డిఏ, పిఆర్సి, సరెండర్ లీవ్, ఏపీ జి ఎల్ ఐ, మెడికల్ రియంబర్స్మెంట్, సిపిఎస్ ఉద్యోగుల అరియర్స్ తదితర ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆర్థిక బకాయిలన్నీ ప్రభుత్వం త్వరితగతిన చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఉ ద్యమం తీవ్రతరం చేసి ప్రభుత్వం మెడలు వంచైనా న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించుకుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు గంగన్న, శంకర్ బాబు, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ్, ప్రకాష్ బాబు, మజ్జారి చెన్నకేశవులు, శ్రీనివాసులు, వీరనారాయణ, దేవ దత్తం, శివశంకర్, కిరణ్ కుమార్, సుబ్బారావు, సుబ్బారెడ్డి, కిరణ్ బాబు, వెంకటరమణ, కరిముల్లా, సురేంద్ర నాథ్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయులను శత్రువులుగా చూస్తూ ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటిలు విమర్శించారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుతో జనవరి 14న కలక్టరేట్ వద్ద భోగి మంటల్లో ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ క్లిప్పింగ్స్‌ను దగ్ధం చేసారు. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కోశాధికారి యోహోషువ, హనుమన్న, సిఐటియు నాయకులు రాధాకృష్ణ, నరసింహులు, ఆనంద్‌బాబు, మోహన్, షబ్బీర్, రాముడు, జయరాజ్ పాల్గొన్నారు.

**ఆదోని :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీద్, జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప అన్నారు. జనవరి 14న ఆదోనిలో భోగి మంటలు వేసి నిరసన తెలిపారు. ఉపాధ్యాయుల డబ్బు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే చెల్లించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ శ్రీనివాసులు, యుటియఫ్ నాయకులు నారాయణ, మల్లయ్య, నర్సయ్య గౌడ్, జనార్ధన్, రాజా హుస్సేన్, శ్రీనివాసులు, ఆంజనేయులు, రంగన్న, మునాఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రూ.20వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించకుండా 4 సం॥లుగా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని తక్షణమే ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటియఫ్ నాయకులు యన్.నాగమణి, జె.ఎల్లప్ప, యస్.నరసింహులు, బి.రాఘవేంద్ర, యం.నాగరాజు డిమాండ్ చేసారు. జనవరి 14 యుటియఫ్ కార్యాలయం వద్ద భోగి మంటలు వేసి ఆర్థిక బకాయిలు కూడా చెల్లించలేని ప్రభుత్వం ఆ కరపత్రాలను దగ్ధం చేసారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సకాలంలో డిఏలు చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన డిఏ అరియర్స్ రూ.6వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యం.రాజు, చంద్రపాల్, గురుస్వామి, వై. రామాంజినేయులు, నీలి నాగరాజు, రంగన్న, రవికుమార్, ఆంజ నేయులు, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, హానీఫ్, జి.నారాయణ, ఫక్రుద్దీన్, హనుమంతు, సంపత్, మల్లికార్జున, చిన్న ఎల్లప్ప, దుబ్బన్న, లతీఫ్, జిక్రియా, అక్బర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి-19న తాలూకా స్థాయి ధర్నాలు

**విజయనగరం**

**రాజాం :** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిబడ్డ పిఎఫ్, ఏపిజిఎల్ఐ, ఎస్ఎల్, పిఆర్సి, డిఏ బకాయిలు దాదాపు 18,000కోట్ల రూపాయలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు డిమాండ్ చేసారు. జనవరి 19న రాజాం తాలూకా కేంద్రంలో యుటియఫ్ ధర్నా జరిగింది. తొలుత రాజాం ఎల్ఐసి కార్యాలయం నుండి బొబ్బిలి సెంటర్ మీదుగా పాలకొండ సెంటర్ వరకు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంకు పాలకొండ సెంటర్‌లో వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా కార్యదర్శి పక్కి వాసు బాణాన రామినాయుడు, యుటిఎఫ్ రాజాం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గేదెల రమేష్ ,గిరడ చంద్రశేఖర్ నాయుడు, మువ్వల రమేష్, నాగేశ్వరరావు, గురువాన విష్ణు, పి సత్యం నాయుడు, డోల కృష్ణారావు,పి గౌరీశంకర్,సీనియర్ నాయకులు కె బాలమురళీకృష్ణ, డి వెంకటరావు, ఎ దామోదర రావు, బిల్లాన రామకృష్ణ, డి రామారావు, ఎమ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కోట :** యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పి.ఆర్.సి., డిఏ, ఎస్.ఎల్., పిఎఫ్, ఏపిజిఎల్ఐ లకు సంబంధించి 17 వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనవరి 19న విజయనగరం పట్టణంలో కోట దగ్గర్నుంచి గంట స్తంభం వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవిఆర్కె ఈశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ సబ్ ఎడిటర్ కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కె ప్రసాదరావు, పి.వాసుదేవ రావు, ఆర్.సూర్యారావు, సిహెచ్ తిరుపతి నాయుడు, ఎన్ సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ జి నిర్మల మరియు వివిధ మండలాల నాయకత్వం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కొత్తపేట :** కోనసీమ అంబేద్కర్ జిల్లా పాతతాలూక కేంద్రంలో కొత్తపేటలో నిర్వహించిన పోరుబాట హోరెత్తింది. పెండింగ్ బకాయిల సమస్య పై యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం నుండి పాతబస్టాండ్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. డిఏ, పిఆర్సి, ఎపిజిఎల్ఐ లోన్లు, ఎరియర్లు, ఫైనల్ పేమెంట్లు చెల్లించాలని, సరెండర్ లీవు మంజూరు చేయాలని, 30% ఐ.ఆర్ ఇవ్వాలని నినాదాలు చేసారు.

ఈ సందర్భంగా ఒంటి కాలుపై మోకాళ్ళపై నిల్చుని ఉపాధ్యాయులు విన్నూతన నిరసన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.మురళి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు టి.విజయకృష్ణ, రాష్ట్ర కౌన్సెలర్ ఎస్ వి ప్రసాద్, మండల బాధ్యులు కె పి సిహెచ్ సూర్యారావు, జి రామ్ కుమార్, సుధాకర్,శ్రీనివాస్. రామసుందర రావు నాగరాజు, జయావతి, భాగ్యలక్ష్మి, ఆనందజ్యోతి, బానుమతి రవి, సత్యనారాయణ, కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండపేట :** ప్రభుత్వం తమ బకాయిలను వెంటనే చెల్లించాలంటూ యుటియఫ్ చేపట్టిన నిరసన ర్యాలీ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో విజయవంతమైంది. జనవరి 19న స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి కలవపువ్వు సెంటర్ వరకు కొవ్వొత్తులు పట్టి నిరసన ర్యాలీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి జ్యోతి బస్సు తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. పి.సురేంద్రకుమార్, జె.శ్రీనివాస్, పి.మణికంఠకుమారి, సూర్యచంద్రరావు,కె.యుగంధర్, జె.శివన్నారాయణ, కె.వెంకటరమణ, యం.విష్ణు, టి.వీర్రాజు, వి.పార్వతి సి.హెచ్.తాతాజీ తదిర యుటిఎఫ్ నాయకులు,కార్యకర్తలు, బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజోలు :** పెండింగ్ బకాయిలు కోరుతూ నిరసన కార్యక్రమం రాజోలు జెడ్.పి.హెచ్.ఎస్. బోయ్స్ హై స్కూల్ నుండి రాజోలు బస్ స్టాండ్ వరకూ జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బేతినీడి శ్రీనివాసరావు సిహెచ్ కేశవరావు జిల్లా కార్యదర్శి అడబాల కాశీ విశ్వేశ్వరరావు జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎస్ డైరెక్టర్స్ ఉండవల్లి శ్రీనివాస్, గోనమండ ప్రసాద్ సిహెచ్ మల్లేశ్వరరావు, రాజోలు మండల అధ్యక్షులు కె.రాజబాబు, ప్రధాన కార్యదర్శి కె వి ఎస్ ఎన్ బాబు మలికిపురం అధ్యక్షులు మోహన్ రావు ప్రధాన కార్యదర్శి సిహెచ్ జె.పి సెక్రెటరీ అధ్యక్షులు కె. రాజబాబు ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ మామిడికుదురు అధ్యక్షులు గోనమండ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి బి పెద్దిరాజు గన్నవరం అధ్యక్షులు కె.రామకృష్ణ మరియు ఐదు మండలాల రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడి కుదురు, గన్నవరం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

**పార్వతీపురం**

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావలసిన బకాయిల కోసం పార్వతీపురం తాలూకా శాఖ యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక చర్చి జంక్షన్ వద్ద వినూత్న నిరసన చేపట్టారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను స్నేహితులుగా చూసుకుంటానని ప్రతిపక్షంలో చెప్పిన మీరు అధికారంలోకి వచ్చిన తరువాత శత్రువులుగా చూస్తున్నారని యుటియఫ్ నాయకులు ఆరోపించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ చెవిలో పువ్వులు పెట్టుకుని మా చెవిలో పువ్వులు పెడతావా? అని నిరసన వ్యక్తం చేసారు. ఈ నిరసనను ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ అనేక హామీలు ఉద్యోగులకు ఇచ్చి ఒక్క హామీనీ కూడా అమలు చేయని ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బును ఇవ్వకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని, ఈ విషయమై కోర్టుకు వెళ్తామన్నారు.

జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ ఈ నెలలో రిటైర్ అవుతున్న ఉద్యోగులకు 3 సం॥ల తరువాత గ్రాట్యూటీ, కమ్యుటేషన్ చెల్లించకపోతే నిరహారదీక్షలు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.మురళీ, జిల్లా కార్యదర్శులు ఎన్.శ్రీను, కె.భాస్కరరావు, గోవిందమ్మ, పి.వెంకటి నాయుడు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

**గుంటూరు**

**మంగళగిరి :** రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళగిరి ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక బకాయిల విడుదల కోసం జనవరి 19న పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమాన్ని మంగళగిరి మండల పరిషత్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు బకాయిల విడుదల నినాదాలతో నిర్వహించటం జరిగింది. రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎన్.కుసుమ కుమారి, జిల్లా కార్యదర్శులు యు.రాజశేఖర్, ఆంజనేయులు, అడవి శ్రీనివాసరావు, తుళ్లూరు మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, తాడేపల్లి మండల అధ్యక్షుడు సుబ్బారావు, మంగళగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, సత్య శివ నాగేశ్వరరావు, సహాధ్యక్షులు పి పుష్పావతి, తుళ్లూరు మండల సహా అధ్యక్షులు ఇందుమతి, మంగళగిరి టౌన్ అధ్యక్షులు ధనలక్ష్మి, గౌరవ అధ్యక్షులు నిర్మల, ప్రాంతీయ శాఖల బాధ్యులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తిరుపతి**

**శ్రీకాళహస్తి :** యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ ఆధ్వర్యంలో పాత తాలూకా కార్యాలయం వద్ద జనవరి 19న ఉద్యోగ, ఉపాధ్యాయులు సంబంధించిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, 30 శాతం ఇంటీరియర్ రిలీఫ్ ను వెంటనే చెల్లించాలని, ఏళ్ల తరబడి బకాయిగా ఉన్న సరెండర్ లీవులు ఎన్ క్యాష్ మెంట్ బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లు, పెన్షనర్ల ఫైనల్ పేమెంట్లు చెల్లించాలని, పిఎఫ్ కి సంబంధించి చందాలు, వడ్డీలు, సకాలంలో చెల్లించేలా, పి ఆర్ సి డి ఎ అరియర్స్‌ను జమ చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం ఎంఆర్ఓకు వినతి పత్రాన్ని అందజేసారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు కె మోహన్ బాబు, సి వెంకట కృష్ణ, ఓ విజయ్ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ సభ్యులు పి శివకుమార్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ ఓ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్లు కె భక్తవత్సలం, ఏ హేమాంబరధరరావు, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుణశేఖర్, పురుషోత్తం, గిరిబాబు, రవి కుమార్, కె సుబ్రహ్మణ్యం, విజయ శేఖర్, చంద్రశేఖర్, రవి చంద్ర, రమేష్, చలముని, జ్ఞాన ప్రసూన, ధనలక్ష్మి, శ్రీదేవి, పి సుశీల కోదండం, హరిబాబు, ఢిల్లీ బాబు, గురునాథం, శ్రీధర్, సతీష్ కుమార్ ప్రసాద్, మల్లికార్జున్, రామకృష్ణ సత్యనారాయణ వెంకటేశ్వర్లు, చంద్ర శేఖర, మణి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

**కడప**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీపడ్డ ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వం వీడాలని అలాగే ఐ.ఆర్. 30% పి.ఆర్.సి. విధి విధానాలు పాత పెన్షన్ విధానం ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహావీర్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 'చెవిలో పువ్వులతో' ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, సిపిఎస్ జిపిఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో 'ఓట్ ఫర్ ఓపిఎస్ పేరుతో' మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారో వారి వైపే ఉద్యోగ ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.

కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు,ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, సిపిఎస్ కో-కన్వీనర్ అయ్యావారు రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గోపీనాథ్, పోతురాజు చంద్రశేఖర్, శివశంకర్,సమీర్ భాష, బత్తుల చంద్రశేఖర్,కిరణ్ కుమార్,మురళీధర్ రాజు, హమీద్, సూర్య కుమార్, మజ్జారి చెన్నకేశవులు, జానకిరామ్, సుబ్బారెడ్డి, మల్లికార్జున, మామిళ్ళ శ్రీనివాసులు రెడ్డి,శ్రీకాంత్, కిరణ్ బాబు, అనిల్ కుమార్,విశ్వనాధ్, లక్ష్మయ్య,సుబ్బారావు,భాస్కర్ రావు, సి వి ఎస్ ఎన్ బాబు, జి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

**ఎమ్మిగనూరు :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు డిమాండ్ చేసారు. ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయం నుంచి ప్రభుత్వాస్పత్రి, ట్యాంక్‌బండ్ రోడ్డు, శకుంతల సర్కిల్, బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి, సోమప్ప సర్కిల్‌లో మూతికి నల్లరిబ్బన్ ధరించి మోకాళ్లపై నిలబడి నిరసన ప్రదర్శన చేపట్టారు.

మహిళా నాయకులు బి.ఉమా, వరలక్ష్మి, ఆరవిందమ్మ, నాగజ్యోతి, పద్మావతి, అరుణ, సువర్ణ, చంద్రకళ, జిల్లా ఆడిట్ సభ్యులు డి.కౌలన్న మల్లారి నాగరాజు, ఎం.రాజు, చంద్రపాల్, అబ్దుల్, లతీఫ్, గురుస్వామి, ప్రసాద్, నీలి నాగరాజు, వీరభద్రయ్య, పాపయ్య, శివకుమార్, రవికుమార్, భీమేష్, బాబు, పెద్దారెడ్డి, బిజి మాదన్న, ఎం.సుధాకర్, ఆంజనేయులు, తాయప్ప, బాలరాజు, శ్రీనివాసులు, నారాయణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**ఆదోని :** పట్టణంలో ప్రదర్శన నిర్వహించి, మున్సిపల్ పాఠశాల ముందు నిరసన చేపట్టారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జీవిత, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, రుద్రముని, ఎల్‌కె బసప్ప, నర్సయ్యా గౌడ్, కృష్ణుడు, నాయకులు మల్లికార్జున, ఆవుల బసప్ప, నాగేష్, రంగస్వామి, నరసయ్య, రామన్న, మహిళా నాయకులు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిల సాధనకై జిల్లాలలో రిలే నిరాహారదీక్షలు

**శ్రీకాకుళం**

ఉపాధ్యాయ, ఉద్యోగులకు 30శాతం ఐఆర్ వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని, ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద జనవరి 31న రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, జెఎసి జిల్లా చైర్మన్ హనుమంతు సాయిరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.18 కోట్ల పెండింగ్ బకాయిలు, సరెండర్ లీవ్, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, మెడికల్ రీయంబర్సమెంట్, డిఎలు, పిఆర్సి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లుగడిచినప్పటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల హామీలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని, పోరాటం సందర్భంగా కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బంది పెడుతుందన్నారు. అప్రజాస్వామ్య వైఖరి మారాలని, మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేస్తుంటే, ప్రభుత్వం ఉపాధ్యాయులపై నిర్బంధాలు, అక్రమ కేసులు పెడుతూ భయాందోళనలకు గురిచేస్తోందని చెప్పారు. దీక్షలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, ఆర్.దమయంతి, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, పి.సూర్యప్రకాశరావు, ఎస్.స్వర్ణకుమారి, జి.సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ వె.కుఉమాశంకర్ పాల్గొన్నారు.

**విజయనగరం**

ఉద్యోగ, ఉపాధ్యాయలకు ఆర్థిక బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆ సంఘం రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. దీక్షలను ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్కె ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి, ఎరియర్స్, డిఎ, ఎపిజిఎల్ఐ, పార్ట్‌పేమెంట్లు కలుపుకొని రూ.18 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్ర కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేయగా కేవలం రూ.1200 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఇంకా రూ.17వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. తాము దాచుకున్న డబ్బులను ఇవ్వడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 4 లక్షల మంది ఉద్యోగులకు డబ్బులు ఇవ్వకుండా తాత్సారం చేయడం అన్యాయమన్నారు. తామేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో యుటిఎఫ్ నాయకులు జి.పార్వతి, సూర్యారావు, రాజారావు, శంకరరావు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జనవరి 31న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకుఆర్థిక బకాయిలపై యుటిఎఫ్ నిరసనబ్యాంకు షరతులకు తలొగ్గి ఈ విధమైన చర్యలు తీసుకోవడం సరికాదని దుయ్యబట్టారు. ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, ఎపిజిఎస్ఐ సరెండర్ లీవులు, డిఎ ఎరియర్లు, 113 పిఆర్సి బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్లో ఆరు సంవత్సరాల తర్వాత ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటిస్తూనే, స్టైఫండ్ అప్రెంటిస్ విధానాన్ని తిరిగి తీసుకురావడాన్ని యుటిఎఫ్ ఖండిస్తోందన్నారు. పోరాడి రద్దు చేయించుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమల్లోకి తీసుకు రావడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు రిజ్వాన్, తాటికొండ జగన్, జివిఎంసి మహిళా విభాగం నాయకులు శాంతి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

**కాకినాడ**

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు స్థానిక ధర్నా చౌక్ వద్ద జనవరి 31న ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. మూడు రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు జరుగుతాయని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రవర్తి తెలిపారు.

ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు తమ కుటుంబ అవసరాల కోసం, వైద్య ఖర్చులకు, ఇంటి నిర్మాణం కోసం పెట్టుకున్న పిఎఫ్, ఎపిజిఎస్ఐ, సరెండర్ లీవ్, పిఆర్సి, డిఎ అరియర్లు, ఉపాధ్యాయులు కొత్త డిఎ (రెండు) అరియర్లు మొత్తంగా రూ. 18 వేల కోట్ల ఆర్థిక బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. తక్షణమే ఈ బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కరప, పెదపూడి, జగ్గంపేట, ప్రత్తిపాడు, పిఠాపురం, పిఠాపురం టౌన్ మండలాల యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోనసీమ

యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోఆర్థిక బకాయిల విడుదల కోసం 30 శాతం ఐ ఆర్ విడుదల చేయాలని 12 పిఆర్సి డిమాండ్లతో రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఎపిజిఎస్ఐ బకాయిలను పిఆర్సి అరియర్లు, డిఎ అరియర్లుసాధనకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం అప్రజాస్వామికంగా అణిచివేయుటకు ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయ బద్ధంగా రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించకుండా, ప్రభుత్వ చేస్తున్న మోసపూరిత వైఖరిని తప్పు బట్టారు. రిలే నిరాహారదీక్షలు ఫిబ్రవరి 3వరకు జరుగుతాయి అన్నారు. వ్యవసాయ సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, నాయకులు బిబిఆర్.ప్రసాద్, కాశీపతి విచ్చేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వై.మురళీ, పి. మురుగేశ్వరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు విజయ్ కృష్ణ, ఉపాధ్యాయులు శివకుమార్, కొత్తపేట, కె.గంగవరం అధ్యక్షులు దాసరి శ్రీను, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ కొత్తపేట ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్ అయినవిల్లి అధ్యక్షులు ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, బిఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో అమలుకానీ హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం అన్ని విధాలా ఇబ్బందులకు గురిచేస్తోందని, యుటియఫ్ దీక్షలు ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయ్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయిలు మొత్తం విడుదల చేసే వరకూ పోరాటం సాగిస్తామని యుటిఎఫ్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ ప్రారంభించి మాట్లాడారు. యుటిఎఫ్ చేస్తున్న న్యాయ పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన కాకుండా కార్పొరేట్ల పక్షాన ఉంటోందని విమర్శించారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి. గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రూ. 1,896 కోట్లు విడుదల చేయాలని, ఇప్పటికే దశలవారీ పోరాటాలు చేశామని తెలిపారు. 2023 సెప్టెంబర్లో చర్చలకు పిలిచి అన్ని రకాల బకాయిలు విడుదల చేస్తామని రాతపూర్వక హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. యుటిఎఫ్ పోరాటంతో పిఎఫ్‌కు సంబంధించి రూ. 1,300 కోట్ల బకాయిలు ఇచ్చారని, మిగిలిన బకాయిలు మాటలేదని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలయ్యే విధంగా, 30 ఐఆర్ ప్రకటించే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయ రామరాజు అధ్యక్షత వహించారు. జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కెఎస్.రామకృష్ణ ప్రసాద్, జి.రామకృష్ణరాజు, సిహెచ్.కుమార్ బాల్జీ, డి.ఏసుబాబు, కెసిహెచ్. సాయిరామ్, రాష్ట్ర కౌన్సిలర్లు జివి రామానుజరావు, బిజెవిడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలను స్థానిక కలెక్టరేట్ వద్ద జనవరి 31న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి మాట్లాడుతూ ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని మొదటి దఫా పోరాటంలో వినతులు, ధర్నాలు నిర్వహించామన్నారు. ఆ పోరాట ఫలితంగా జనవరిలో ఒకటి, రెండు తేదీల్లోనే జీతాలు వచ్చాయని, పిఎఫ్ లోన్లు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ఎపిజిఎస్ఐ లోన్లు, సరెండర్ లీవులు, డిఎ ఎరియర్లు, పిఆర్సి ఎరియర్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఆ బకాయిల కోసం నాలుగు రోజులపాటు రిలే దీక్షలు నిర్వహించనున్నామన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులు బకాయిలు పూర్తిగా చెల్లిం చాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే పాత పెన్షన్ విధానాన్ని తన మేనిఫెస్టోలో ప్రకటి స్తుందో, గెలిచిన తర్వాత మొదటి సంతకంగా పాత పెన్షన్ అమలు చేస్తూ పెడుతుందో ఆ పార్టీకే ఉపాధ్యా యుల మద్దతు ఉంటుందన్నారు. దీక్షలో నేతలు ఎంవి. వి.శ్యాంబాబు, జి. వెంకటేశ్వరరావు, వి.కనకదుర్గ, జివి.రంగ మోహన్, పివి. సాగర్బాబు, కె.కమలకుమార్, సుధారాణి, పి.వి. నర్సింహారావు పాల్గొన్నారు.

### ఎన్.టి.ఆర్.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయి పడ్డ పిఆర్‌సి, అరియర్లు, పిఎఫ్ లోన్ల, పార్ట్ పేమెంట్లు, ఎపిజిఎస్ఐ మెచ్యూరిటీలు, లోన్లు సరెండర్, లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ విజయవాడలో యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర యూటీఫ్ అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి, జెడ్పిహెచ్ఎస్ చిల్లకల్లు హైస్కూల్ ఉపాధ్యాయులు జిల్లేపల్లి సుధానంద్ దీక్షకు ఏం ఎల్ సి కె.ఎస్. లక్ష్మణరావు దీక్షలో పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు.

## గుంటూరు

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి తగదని, ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి అన్నారు. బకాయిల చెల్లింపు కోసం, ఓపిఎస్ సాధన కోసం గుంటూరు కలెక్టరేట్ ఎదుట జనవరి 31న రిలే నిరాహార దీక్ష చేశారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసిపోయి 6 నెలలు గడిచినా కనీసం ఐఆర్ కూడా ప్రకటించక పోవటం, ఇవ్వాల్సిన డిఎలు ఇవ్వకపోవటం, ఉద్యోగులకు అన్యాయం చేయటమేనని అన్నారు. సమస్య పరిష్కారం కోసం పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎ.ఎల్.శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.దౌలా, జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, యు.రాజశేఖర్‌రావు, జి.వెంకటేశ్వరరావు, కేథార్‌నాథ్, ఎం.కోటిరెడ్డి, బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు

పల్నాడు జిల్లా కేంద్రం నర్సరావు పేటలోని ధర్నా చౌక్‌లో జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరాహారదీక్షలను జిల్లా ప్రధానకార్యదర్శి జి.విజయసారధి ప్రారంభించారు. జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తారని హామీ ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు పట్ల స్పష్టమైన వైఖరి విడుదల చేసిన రాజకీయ పార్టీలకు మద్దతు ఉంటుందని అన్నారు. విజయసారధి మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ రద్దవ్వాలన్నా, ఓపిఎస్ అమలు అంశం రాజకీయ ఎజెండాగా మారాలని అన్నారు.

దీక్షలో పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, జిల్లా కార్యదర్శులు కె.తిరుపతి స్వామి, టి.వెంకటేశ్వర్లు, నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణ శాఖల బాధ్యులు కె.అరుణ, కె.స్నేహలత, ఎ.చెన్నకేశవ, టి.సుధాకర హరిప్రసాద్, బి.చిన్న హనుమాన్ నాయక్, ఎం.సుందర్రావు, డిఎంఎస్ మూర్తి కూర్చున్నారు. నరసరావుపేట పట్టణ, మండల, నకరికల్లు, రొంపిచర్ల, చిలకలూరిపేట పట్టణ, మండల, నాదెండ్ల, యడ్లపాడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటియఫ్ ఆధ్వర్యంలో జనవరి 31న రిలే నిరహార దీక్షలను యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వర రావు, వై భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల చెల్లింపు అంశంపై ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తోందని అన్నారు. ప్రతినెల 1న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఫిబ్రవరి 3 వరకు 4రోజుల పాటు దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ పాపారావు, ఉపాధ్యక్షులు బి.బిక్షాలుబాబు, ఆర్ హరిప్రియ, కోశాధికారి మచ్చా వెంకటేశ్వరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చుక్కా బాపయ్య, జిల్లా కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, జాని బాషా, పరాష్ వినోద్, విజయలక్ష్మి, కోటేశ్వరరావు, పద్మావతి పాల్గొన్నారు.

## నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాజకీయ నిర్ణయం తీసుకుంటామని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. బుధవారం యుటిఎఫ్‌రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిభిరానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డబ్బులకు, బడ్జెట్‌కు ఎటువంటి సంబంధం లేదని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన ప్రభుత్వం చేయడం లేదన్నారు. ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ ప్రారంభించిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోని మిగత ప్రభుత్వరంగాల ఉద్యోగులను కూడగట్టుకోని రాజకీయ నిర్ణయం తీసుకుని రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పతామని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాలుగు రోజుల నిరాహార దీక్షల్లో భాగంగా మొదటి రోజు దీక్షలు ప్రారంభించామన్నారు. అధికారం కోసం హామీలు ఇచ్చిన పాలకులు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించడం సరికాదన్నారు. పాఠశాలలను విలీనం చేస్తున్నామన్న పేరుతో విద్యావ్యవస్థను దెబ్బతీసిందని, సిపిఎస్ రద్దు చేస్తామని నమ్మకంగా హామీలు చేసి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ జిపిఎస్ తీసుకురావడం దుర్మార్గమన్నారు. రివర్స్ పిఆర్‌సి, హెచ్‌ఆర్‌ఏ తగ్గింపు, 11వ పిఆర్‌సి అరియర్స్ ఇప్పటికి ఉపాధ్యాయులుకు అందజేయకపోగా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం స్వాహా చేయడం దారుణమన్నారు.

ఉపాధ్యాయులు చేస్తున్న దీక్షా శిభిరానికి మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ రిలే దీక్షలకు అధ్యక్షత వహించిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు మాట్లాడుతూ ఉద్యమం మరో రూపంలోకి మారక ముందే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.18096 కోట్ల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించక ప్రభుత్వం పరీక్ష తప్పిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.మధుసూధన రావు, ఎన్ సురేంద్రబాబు, జి.దయాకర్, పూర్వ కార్యదర్శి ఎస్కె షాజిద్, రాష్ట్ర కౌన్సిలర్ కె.తులసీరాంబాబు, ప్రాంతీయ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తిరుపతి**

రాష్ట్ర సంఘ పిలుపులో భాగంగా జనవరి 31వ తేదీన తిరుపతి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గత రెండు నెలలుగా డిమాండ్ చేస్తున్నా ఆర్థిక బకాయిలు ఇంతవరకు జమ కాలేదని వాటిని వెంటనే బేషరతుగా జమ చేయాలని డిమాండ్ చేశారు.

గత మూడు సంవత్సరాలుగా పీ.ఎఫ్ నిధులు వారి వారి వ్యక్తిగత అకౌంట్లో జమ కాలేదు. వడ్డీ కూడా జమ కాలేదు. కనీసం ఎంత అమౌంట్ ఉందో చూసుకోవడానికి పి. యఫ్ స్లిప్పులు కూడా ఆన్లైన్లో కనిపించలేదని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఉపయోగ లేకుండా పోతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవులు, పిఎఫ్ లోన్లు ఏపీజీఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, లోన్లు మెడికల్ బిల్లులు ఏవి కూడా చెల్లింపులు జరగడంలేదని వెంటనే ఆర్థిక బకాయిలు చెల్లించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సంఘం నియమించిన సందర్భంగా 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల, డివిజన్ కన్వీనర్ బండి మధుసూదన రెడ్డి జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య సి సురేష్, అవనిగడ్డ పద్మజ మండల జిల్లా నాయకులు ఆర్ నాగేశ్వర్ నాయుడు రాజేంద్ర బాబు, రెడ్డి శేఖర్, వెంకటరమణ ధనంజయ, మనోహర్, రాజేష్, బి.వి రమణ డి శ్రీరాములు, హరికుమార్, చెంచయ్య సిద్దయ్య రవీంద్ర, బండి యామిని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల, ఉద్యోగులు దాచుకున్న డబ్బులను 18 వేల కోట్ల రూపాయలను ఇతర వాటికి మళ్ళించి వారికి ఇవ్వకపోవడం దారుణమని బకాయి ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఉద్యోగం చేసి జీతంలో నుండి కోత విధించుకుని భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని దాచుకున్న డబ్బులను ప్రభుత్వం దుర్మార్గంగా అక్రమంగా వేరే పథకాలకు మళ్లించడం దారుణమని వెంటనే బకాయి ఉన్న 18,000 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తుంటే అతి దారుణంగా వారిపై నిర్బంధాలు ప్రయోగించి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకముందే ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేసి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కడప**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం పోరు తీవ్రతరం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా హెచ్చరించారు. జనవరి 31న కలెక్టరేట్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉద్యోగుల అండదండలతో అధికారం లోకి వచ్చిన సర్కార్ ఈ ఐదేళ్ల కాలంలో ఉద్యోగులకు చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు రిలే దీక్షలను కొనసా గిస్తామని, ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగుల బకాయిలను చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. దీక్షలలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, డి.వి.రవీంద్రుడు, ఎస్.ఎజాజ్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరీ, నాయకులు ఎం.ఎ.వి. రమణయ్య, కె.గంగన్న ఎన్.జహంగీర్‌బాషా ఎం.రామకృష్ణ, శివరామకృష్ణరాజు కూర్చొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి.ఎం.ఓబులేసు దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలకు మద్దతు తెలియజేశారు.

**నంద్యాల**

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయాలని కోరుతూ జనవరి 31న నంద్యాల తాలూకా కార్యాలయం వద్ద యుటిఎఫ్ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన పిఆర్సి, క్రమం తప్పకుండా డిఎలు ఇస్తానని, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ ను అమలు చేస్తామని అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకపోగా ఈ కాలంలో ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్, జీవిత బీమా, సరెండర్ లీవు లాంటి 18 వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం బాకీ పడిందని అన్నారు. గతంలో అనేక పోరాటాలు చేయగా ఆగస్టు 24న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వర్గ ఉప సంఘం 2023 సెప్టెంబర్ లోపు పూర్తి బకాయిలు చెలిస్తానని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని నెరవేర్చలేదని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బాకీలను వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే ప్రజా ప్రతినిధులకు మెమోరాండంలు అందజేశామన్నారు. రాష్ట్రంలో అన్ని తాలూకా కేంద్రాలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ రాని కారణంగా నేడు యుటిఎఫ్ రెండవ దశ పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలో 4 రోజులపాటు దీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించా లని, ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరాటాలు భవిష్యత్తులో తీవ్రతరం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణుడు, అరవిందు, గోపాల్, బాల స్వామి, శేఖర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.18 వేల కోట్ల ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను కర్నూలు నగరంలో ధర్నా చౌక్ లో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ ప్రారంభించారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన జనవరి 31న నిర్వహించిన దీక్షలనుద్దేశించి కె. సురేష్ కుమార్ మాట్లాడారు. ఉద్యోగుల లోన్స్ విడుదల చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ఈ దీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఎఫ్, ఎపిజిఎల్ఐసి, ఇఎల్స్, లోన్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి, ఐఆర్ 30శాతం చెల్లించాలని కోరారు. ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న అప్రెంటిషిప్ విధానం రద్దును ఈ ప్రభుత్వం ప్రస్తుత డిఎస్సిలో పునరుద్ధరించడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగులకు మంచి చేయలేదు సరి కదా కీడు చేసే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కోశాధికారి యెహోషువ, గౌరవాధ్యక్షుడు దావీదు, నాగమణి, ఎల్లప్ప, జయరాజు, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, నరసింహులు, నిరాహార దీక్షలో జిల్లా కార్యదర్శి దుర్గా, నాగరాజు సుధాకర్, రాజు, భాస్కర్, యు. రాజు మొదలగువారు ఉన్నారు.

**అనంతపురం**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 31న నాడు కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉద్యోగుల అండ దండలతో అధికారంలోకి వచ్చిన వాటిని విస్మరించారన్నారు.

సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్థిక బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి ప్రమీల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, నాగేంద్ర వెంకట నాయుడు, గంగాధర్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బాకీ పడ్డ ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు జనవరి 31న నిర్వహించారు. ఈ రిలే దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఇఎస్ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు.

ఈ ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న వేల కోట్ల రూపాయలు బాకీ పడిందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మూడు నెలల నుంచి దశల వారీ పోరాటాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సునీల్, నారాయణస్వామి, ఆంజనేయులు, మురళి, నగేష్, చాంద్ బాష, క్రిష్టప్ప, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

**తూర్పుగోదావరి**




జనవరి 28న రాజమండ్రిలో జరిగే పాత పెన్షన్ సాధన సభను జయప్రదం చేద్దామని తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జైకర్, ఏ షరీఫ్ పిలుపునిచ్చారు. జనవరి 23న రాజమండ్రి యుటిఎఫ్ హోమ్ లో జిల్లా యుటిఎఫ్ సమావేశం జరిగింది. ఓట్ ఫర్ ఓ పి ఎస్ సదస్సును పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగిస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు తరువాత పాత పెన్షన్ విధానం బదులు జిపిఎస్ మరో కొత్త విధానం ముందుకు తీసుకొచ్చారని, ఇది ఏ మాత్రం ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రయోజనం కాదని వారు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ ఉద్యోగుల హక్కన్నారు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2004 నుండి పాత పెన్షన్ సాధన కొరకు అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. ఈ నేపథ్యంలో పాత పెన్షన్ సాధన కొరకు జనవరి 28న రాజమహేంద్రవరంలో జరిగే సదస్సును ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానం కొనసాగింపు చేసేలా ఈ సదస్సులో కోరతామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎం విజయగౌరీ జిల్లా కోశాధికారి ప్రసాద్,జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె రూపస్ పాల్గొన్నారు.

**పల్నాడు**

సెప్టెంబర్ 2004 తర్వాత నియామకం అయిన వారికి పాత పెన్షన్ విధానం అమలు పరిచే విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేసారు.

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్లు రాష్ట్ర కౌన్సిలర్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది.




ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన పాత పెన్షన్ సాధన సభ రాజమండ్రిలో జరగనున్నదని, ఈ సభకు అన్ని రాజకీయ పార్టీల నాయకత్వాన్ని ఆహ్వానించామని, ఈ సభలో పాత పెన్షన్ అమలుకు తమ వైఖరిని ఆ,యా పార్టీలు స్పష్టం చేయాలని కోరటం జరుగుతుందన్నారు. ఎవరైతే ఈ రాష్ట్రంలో సిపిఎస్ రద్దుచేసి, లక్షలాది ఉద్యోగుల, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తారో వారికే ఉద్యోగుల మద్దతు ఇవ్వదలచామని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.విజయసారధి, కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. సారధి మాట్లాడుతూ ఈ నెల 24న జిల్లా కేంద్రం నర్సారావుపేటలో బకాయిల సాధన కొరకు ఉపాధ్యాయులతో బహిరంగ ప్రదర్శన – ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేసారు.

ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు కె.శ్రీనివాసరెడ్డి, ఏ.భాగేశ్వరి, ఎం.మోహనరావు, జె.వాల్యానాయక్, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# ప్రభుత్వ ఉత్తర్వులు

## సబార్డినేట్ సర్వీస్‌రూల్సుకు సవరణ ఉత్తర్వులు

Registered No. HSE-49/2016

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PUBLISHED BY AUTHORITY

PART I EXTRAORDINARY

No.80 AMARAVATI, WEDNESDAY, JANUARY 17, 2024 G.3707

NOTIFICATIONS BY GOVERNMENT

--x--

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services - Andhra Pradesh State and Subordinate Service Rules, 1996 –Implementation of Horizontal Reservation to Women, Persons with Benchmark Disabilities, Ex-Servicemen and Meritorious Sportspersons in the matter of direct recruitment and promotions and Amendments to Rule 22 – Amendment – Notification - Orders – Issued.

**GENERAL ADMINISTRATION (SERVICES-D) DEPARTMENT**

**G.O.Ms.No.3 Dated The 17th January, 2024**

**Read the following:-**

1. G.O.Ms.No.436, General Administration (Services-D) Department, dated the 15th October, 1996.
2. G.O.Ms.No.77, General Administration (Services-D) Department, dated 02.08.2023.
3. From the Secretary, A.P. Public Service Commission, Vijayawada, Letter No. 296/R&R/2023, Dated 29.11.2023.

*****

**ORDER:**

The Government after careful examination of the letter of the Secretary, A.P. Public Service Commission, Vijayawada, Government have decided to issue amendments to the G.O 1st read above. Accordingly, the following notification will be published in the Andhra Pradesh Gazette:

**NOTIFICATION**

In exercise of the powers conferred by the proviso to Article 309 of the Constitution of India and of all other powers hereunto enabling, the Governor of Andhra Pradesh, hereby makes the following amendment to the Andhra Pradesh State and Subordinate Service Rules, 1996, issued in G.O.Ms.No.436, General Administration (Services-D) Department, dated the 15th October, 1996 as subsequently amended from time to time:

2. This notification shall be deemed to have come into force with effect on and from 2nd August, 2023.

**AMENDMENTS**

**In the said rules,**

**(1) In Rule 22, in sub-rule (2)**:-

1. in clause (g), the words "and women " shall be omitted.
2. in clause (h) (I), the words " or women" shall be omitted.
3. in clause (h) (II), the words "or women", wherever occur, shall be omitted.
4. in clause (h) (II), in the first proviso, the words " or women", wherever occur, shall be omitted.
5. in clause (h) (III), the words " or women", shall be omitted.
6. in clause (i), in the proviso the words "and women", shall be omitted.

**(2) In sub rule (2) (a) (i) of Rule 22 -**

(i) After clause **(E),** the following shall be inserted, namely:-

**"(E-1) (1) Horizontal reservation for persons with benchmark disabilities:-**

Four percent (4%) reservation in appointment and promotions in every Government establishment in favour of persons with benchmark disabilities; of which one percent (1%) each shall be reserved for persons as detailed below from the panel year 2023-24:

a. Blindness and low vision.

b. Deaf and hard hearing.

c. Loco motor disability including cerebral palsy, leprosy cured, dwarfism, acid attack victims and muscular dystrophy.

d. Autism, Intellectual disability, Specific learning disability,

Mental illness.

e. Multiple disabilities from amongst persons under clauses

(a) to (d) including deaf-blindness in the posts identified for each disabilities."

**(3)** In Rule-22-B, for clause (3) (c) (i) d), the following shall be substituted, namely;-

(d) Autism, Intellectual disability, Specific learning disability, Mental illness.

**(4)** In Rule-22-B, the existing point, namely; "(iii) of (e) of clause (3)", shall be omitted.

A copy of this order is available in online and can be accessed at https://apegazette.cgg.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr. K.S. JAWAHAR REDDY**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతన చెల్లింపు సవరణ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PADESH**

**ABSTRACT**

MA&UD Department - Part-time contract and contingent staff i.e., Sweepers etc., working in the Municipal Schools remain under the control of Municipal Administration & Urban Development Department and the concerned Municipalities / Municipal Corporations pay their wages - Amendment - Orders - Issued.

**MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT**

**G.O.MS.No.21** **Dated:06/02/2024**

**Read the following:**

1. G.O.Ms.No.84, MA&UD Department, dt: 24.06.2022.
2. Resolutions passed by the Group of Ministers on the demands of Municipal Workers Unions during the meeting held on 10-01-2024 at AP Secretariat, Velagapudi.
3. From the C&DMA, A.P., Vaddeswaram, Lr.Roe.No. 21024/10/ 2023-E-Sec, dt: 29.06.2023.

***

**ORDER:**

In view of the Resolutions passed by the Group of Ministers vide reference 2nd read above, Government hereby issues the following amendment, in partial modification of the Orders issued in the G.o.1st read above:

| Para No. | For | Read as |
|---|---|---|
| 5(ii) | Alternative arrangements are to be made by School Education Dept., for deploying the non-teaching staff in the Municipal Schools and till such time the existing non-teaching staff of ULBs shall continue. **The contingent staff i.e., Sweepers etc., of the Municipal Schools shall be taken over by School Education Department.** | Alternative arrangements are to be made by School Education Dept., for deploying the non- teaching staff in the Municipal Schools and till such time the existing non-teaching staff of ULBs shall continue. **The part- time contract and contingent staff i.e., sweepers etc., working in the Municipal Schools, remain under the control of Municipal Administration & Urban Development Department.** |

2.The Commissioner & Director of Municipal Administration, A.P., Vaddeswaram shall take necessary action in the matter accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Y.SRILAKSHMI**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## మున్సిపల్ ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లయిమ్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయుటకు సూచనల ఉత్తర్వు

**PROCEEDINGS OF COMMISSIONER OF SCHOOL EDUCATION, ANDHR APRADESH, IBRAHIMPATNAM, VIJAYAWADA**

**Present: S. Suresh Kumar, IAS** .,

**Proc.Rc.No. ESE02-24021/11/2021-MDCL-CSE**

**Dt.04/01/2024**

**Sub:** School Education - Uploading of Medical Reimbursement cla ims of Municipal school In-services teachers through EHS portal by online - certain Instructions - Issued.

**Ref:** Mail dated II.12.2023of the Dr.YSR AHCT, Guntur.

***

All the Regional Joint Directors of School Education and District Educational Officers and Dy.Educarional Officers, Municipal Commissioners in the state are here by informed that the Municipal Administration Department employees School Education Department has been migrated to EHS portal is completed. As such the medical reimbursement claims of in service employees of Mpl.Schools shall be send through online only directly to Dr. YSR Aarogyasri Health Care Trust.

Therefore, the undermentioned officers are hereby directed to issue necessary instructions to all the field functionaries and Drawing & Disbursing Officers under their jurisdiction to upload the Medical Reimbursement claims of In-services employees of Municipal schools through **EHS portal by online only. No Manual/ physical Medical Reimbursement proposals are accepted hereafter.**

Above instructions shall be followed by all the Drawing & Disbursing Officers in the state scrupulously with immediate effect without fail.

**S Suresh Kumar**

Commissioner of School Education

***

## సమగ్రశిక్ష ఉద్యోగులకు గౌరవభృతి పెంపుదల ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**Memo.No.2127568/Prog.II/A2/2023-2** **Dt:31.01.2024**

**Sub:** SE - Samagra ShIksha - Enhancement of the honorarium of all those categories of employees of Samagra Shiksha whose salaries were not enhanced post 2019, by 23% of their current salary with effect from 1st January, 2024 - Reg.

**Ref:**
1. From the SPD, 55, eFile No.SS-13021/41/2023-SPE-SSA (Computer No.2097073), dt.07.06.2023.
2. Govt.Memo.No.2127568/Prog.II/A/2023, dt: 11.09.2023.
3. From the SPD, 55, eFIle No. SS-11033/88/2023-ADMIN-SSA (Computer No. 2115039), dt.01.01..2024.

***

In the circumst13nces reported py the State Project Director, Samagra Shiksha in the reference 3rd cited, Government after careful examination of the matter, hereby permit the State Project Director, Samagra ShIksha to enhance the salary/honorarium of all those categories of employees of Samagra Shiksha whose salaries were not enhanced post 2019, by 23% of their current salary with effect from 1st January, 2024.

2. The State Project Director, Samagra Shiksha is requested to take necessary action accordingly, in the matter.

**PRAVEEN PRAKASH**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

# ఆర్థిక సమస్యల సాధనకై నిరసనలు - ధర్నాలు



కోనసీమ



ఎన్.టి.ఆర్.



కడప




ఎమ్మిగనూర్




రాజాం



కొత్తపేట (కోనసీమ)



రంపచోడవరం (తూ.గో)




ఏలూరు



శ్రీకాళహస్తి




పశ్చిమగోదావరి



అనకాపల్లి



గుంటూరు



నెల్లూరు



అనంతపురం




విశాఖపట్నం

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 02 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 07/02/2024 Date of Posting : 11,12/02/2024 Lic.No.D/VJ/159/2024-26

# ఆర్థిక బకాయిల సాధనకై రాష్ట్రస్థాయి పోరాటం యుటియఫ్ నాయకత్వం అరెస్టు దృశ్యాలు



















TO

______________________________

______________________________

______________________________